# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 02, 2024 | సంపుటి - 20 | సంచిక 11 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## నేటి నుంచే బతుకమ్మ సందడి

### ఊరూవాడా ఇక సందడే సందడి

### శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు



నిజామాబాద్ : శరన్నవ రాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఏపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి.

# తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్



### 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా

### కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం

### హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

చండీగఢ్ : హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. 2లో



## నీకు కామన్ సెన్స్ ఉందా?

### మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను

### కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు



హైదరాబాద్ : అమెరికాలో చదువుకున్నావు.. అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శివాలెత్తారు. అంతటితో ఆగక.. మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను కేటీఆర్ అంటూ సవాల్ విసిరారు మంత్రి. దీనితో మూసీ ప్రక్షాళన వేదికగా.. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు జోరందుకున్నాయి. హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై 2లో


## నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

### తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు



హైదరాబాద్ : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల 2లో

## మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు



మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి.

### ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం

### పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు

### ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

హైదరాబాద్ : ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. 2లో

## లైసెన్స్‌డు రివాల్వర్ మిస్‌ఫైర్

### నటుడు గోవిందా కాలులోకి దూసుకెళ్లిన బుల్లెట్

### హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

### ప్రమాదం లేదని తెలిపిన వైద్యులు



2లో

### మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను

## తెచ్చిందే బీఆర్ఎస్

### మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?

### మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి

### మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా 2లో



## మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

### ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన

### బాధితులకు భరోసా ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు

మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు.

హైదరాబాద్ :

హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూటో.. ఢిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

### సిఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం

### మరోమారు ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లు



కోల్‌కతా : కోల్‌కతలాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి మిగతా 2లో

## నేటి నుంచే బతుకమ్మ సందడి

బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు. పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు. స్కూళ్లకు కూడా 2వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు ముఖ్యంగా ఆడబిడ్డలు పల్లెలకు తరలి వెళతారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొననుంది.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయనున్నారు.

# బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

### ఇందిరాపార్క్ వద్ద దీక్షలో ఎంపి అర్వింద్

హైదరాబాద్ : బీజేపీ చేపట్టిన రైతుదీక్షతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రైతు దీక్ష కొనసాగుతోంది. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ 24 గంటల నిరంతర దీక్షలో ఉన్నారు. వీరి దీక్షకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ వద్దకు చేరుకున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ దీక్షకు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీక్షపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారని... ఆయనకు వయసు మీద పడిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రాంతీయ పంటలను విస్మరించారని.. ఇప్పుడు రేవంత్ అదే ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. హైడ్రాపై హైకోర్ట్ మొట్టి కాయలు వేసిందన్నారు. ముస్లింల ఇండ్లను ముట్టుకోలేదు. చుట్టాలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నేతలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ టార్గెట్ అంతా హిందువులే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించడం , బ్లాక్ మెయిల్ చేయడం రేవంత్ నైజమన్నారు. 2 పంటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయం చేశారన్నారు. గుజరాత్ ఆదాయం మోదీ హయాంలో ఎంత పెరిగిందో తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పైసలు ఎలా సంపాదించాలనే ధ్యాసనే ఉందంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్‌లు చేసి జైళ్లల్లోకి వెళ్లారన్నారు. కేసీఆర్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల్లో ఉంటాడో పీకుతాడో తెలియదంటూ కామెంట్స్ చేశారు. కేటీఆర్, కవితల మోసం చూసి ఎవ్వరూ కూడా ఓటు వేయరన్నారు. మొన్నటి వరకు ముసలోడు కేసీఆర్ ఉండే ఇప్పుడు ఆయన వయస్సు 74. ఇక ఇతనితో ఏం కాదు అంటూ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా... రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిర పార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. రుణమాఫీ సగంమందికి కూడా పూర్తి చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. వెంటనే అందరికీ 2 లక్షల రుణమాఫీ చేయాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. రైతు భరోసా, బోనస్ కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా.. బీజేపీ దీక్షపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రుణమాఫీ చేశారా అని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం రైతుల ఆదాయం రెట్టింపు చేసిందా అని మంత్రి తుమ్మల అడిగారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు మహేశ్వర రెడ్డి, ఈటల కౌంటర్ ఇవ్వనున్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు 24 గంటల దీక్షను బీజేపీ నేతలు విరమించనున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### లారీ, బస్సు ఢీకొని 40మందికి గాయాలు

అన్నమయ్య : అన్నమయ్య జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కురబలకోట మండలం సర్కారు తోపు వద్ద లారీ, ఆర్టీసీ బస్సు ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను జేసీబీ సాయంతో బటయకు తీశారు. ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తప్పడు వాగ్దానాలతో తప్పదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడింది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

# నీకు కామన్ సెన్స్ ఉందా?

రాష్ట్ర ప్రభుత్వం పూర్తి దృష్టి సారించింది. మూసీ సుందరీకరణకై ప్రక్షాళన చేసేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో 55 కి.మీ పరిధిలో మొత్తం 40 వేల ఆక్రమణలను అధికారులు గుర్తించారు. తాజాగా వాటి కూల్చివేతలను సైతం ప్రారంభించారు అధికారులు. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో గల ఆక్రమణదారులు మాత్రం నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో.. ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం చేస్తున్న చర్యల పట్ల బీఆర్ఎస్ ముందు నుండి విమర్శలు గుప్పిస్తోంది. అయితే కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో ఎదురుదాడికి దిగింది. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొంచెం ఘాటుగానే బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. అంతేగాక డైరెక్ట్ గా మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సైతం విమర్శలు ఎక్కుపెట్టారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను మూసీ ప్రక్షాళన కోసం 11 రోజులు దీక్ష చేసినట్లు, మానవత్వం ఉన్న ప్రతి మనిషి మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇస్తారన్నారు. ఇక్కడి ఆక్రమణలు తొలగించేందుకు ప్రజలను ఒప్పిస్తామని, అలాగే ప్రభుత్వం తగిన రీతిలో సాయం చేసేందుకు సిద్దంగా ఉందన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం చేస్తామన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి మానవత్వం లేదని, అందులో కేసీఆర్, కేటీఆర్ లకు అస్సలు లేదన్నారు. అమెరికాలో చదవుకున్నావ్.. కేటీఆర్ అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. త్వం ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుంటే.. మరో వైపు ఓర్వలేని బీఆర్ఎస్ ప్రజలను పలు విధాలుగా రెచ్చగొడుతుందన్నారు. అయితే ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేదని, ఇప్పటికైనా బుద్ది మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు తాము పాటుపడుతుంటే.. అభివృద్దిని అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు.

# లైసెన్స్‌డు రివాల్వర్ మిస్‌ఫైర్

ముంబై : బాలీవుడ్ నటుడు, శివసేన నాయకుడు గోవిందా ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదవశాత్తు సొంత తుపాకీ పేలడం వల్ల గాయపడ్డారు. గోవింద దగ్గర లైసెన్స్ రివాల్వర్ ఉంది. తెల్లవారుఝామున 5 గంటల సమయంలో రివాల్వర్‌ను శుభ్రం చేస్తుండగా అది మిస్‌ఫైర్ అయ్యిందని తెలుస్తోంది. కాలికి తీవ్రంగా గాయమైంది. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది గోవిందాను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తూ ఇంట్లో గన్ మిస్‌ఫైర్ కావడంతో కాలులోకి బుల్లెట్ దూసుకెల్లింది. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆయన ఇంటి నుంచి కోల్‌కతాకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను తీసుకెళ్తుండగా అది చేయి నుంచి జారి కిందపడింది. దీంతో తుపాకీ పేలి కాలిలోకి బుల్లెట్ దూసుకెల్లింది. వెంటనే వైద్యులు చికిత్స అందించి బు÷-లలెట్‌ను తొలగించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉంటారని గోవిందా మేనేజర్ తెలిపారు. 1963లో పుట్టిన గోవిందా ప్రముఖ సీరియల్ 'మహాభారత్'లో అభిమన్యు పాత్ర కోసం మొదటిసారి ఆడిషన్ ఇచ్చారు. ఆ తర్వాత ఖుష్బూ సరసన 'తాన్ బదన్' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. అది విజయం సాధించడంతో వరుస అవకాశాలు అందుకున్నారు. 1991లో అమితాబ్, రజనీకాంత్‌లతో కలిసి ఆయన నటించిన 'హమ్' సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. 2010లో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన రావణ్‌తో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. 'నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, మీ అందరి ప్రేమ వల్ల నేను ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాను. కాలులో బుల్లెట్ తొలగించారు' అని గోవిందా పేర్కొన్నారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిండే నటుడు గోవిందాతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను ఆదేశించారు.

## భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు. మా భద్రతకు సంబంధించిన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల వైఖరి కనిపించడం లేదు. సీఎం మమతా బెనర్జీ చర్చల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విధులకు శాశ్వతంగా విరమణ తెలిపి ఆందోళనలు కొనసాగించాలని నిర్ణయించాం అని డాక్టరలు పేర్కొన్నారు. అదేవిధంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇది పూర్తిస్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఇక, సెంట్రల్ కోల్‌కతాలోని స్వేర్ కళాశాల నుంచి ధర్మతల వరకు బుధవారం జూనియర్ వైద్యులు మార్చ్‌కు పిలుపునిచ్చారు. తమతో పాటు ఈ మార్చ్‌లో పాల్గొనాలని ప్రజలను కోరారు. పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటన పెనుదుమారం రేపడంతో సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో వైద్య విద్యార్థులు విధుల్లో చేరాలని సూచించింది. ఇక, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపి తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో 42 రోజులు కొనసాగించిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఇదిలాఉండగా.. హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థికి న్యాయం చేయాలనేది వైద్య విద్యార్థుల ప్రధాన డిమాండ్. ఇక, ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధుల నుంచి తొలగించడం, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో పోలీసుల రక్షణను పెంచాలని, శాశ్వత మహిళా పోలీసు సిబ్బందిని నియమించాలనేవి వారి డిమాండ్లు.

# బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

### మంటల్లో చిక్కుకొన్న స్కూల్ బస్సు

### 25 మంది చిన్నారులు మృతి

బ్యాంకాక్ : థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

## స్వచ్ఛత స్వయం సమృద్ధితోనే గ్రామీణ వికాసం

### పల్లె ప్రణాళికతో గ్రామాల సమగ్ర అభివృద్ధి

### యువత ముందుకు నడిస్తేనే అది సాధ్యం

హైదరాబాద్ : గ్రామాల అభివృద్ధికి దేశంలో ప్రతిపాదించిన గ్రామప్రణాళిక నమూనా లన్నీ కూడా గాంధీ స్ఫూర్తితోనే తీసుకున్నవని గుర్తించాలి. గ్రామాల అభివృద్ధితో పాటు స్వచ్ఛత సాధించడానికి ప్రజలను ఆలంబనగా చేసుకుని పాలకులు ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో ప్రజల మధ్య హింస లేకుండా ప్రశాంత వాతావరణం తీసుకుని రావాలన్న బలమైన సంకల్పం మహాత్ముడికి ఉండేది. అందుకే ఆయన విజయం సాధించారు. తొలితరం నాయకుల్లో గాంధీ ప్రభావం ఉంది. అందుకే వారు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం అవుతూ వచ్చాయి. గాంధీ స్ఫూర్తితోనే అనేక గ్రామాలు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయి. పల్లెలను అభివృద్ధి నమూనాలు చేయాలన్న సంకల్పం వెనక బలమైన కారణం ఇదే. ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తే పనులకు ఢోకా ఉండదని మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని గ్రహించి దిశానిర్దేశం చేస్తున్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, రైతుల అభివృద్ధి, గ్రామీణ వృత్తులకు పూర్వ వైభవం తీసుకున రావడం వంటి అనేక కార్యక్రమాలన్నీ గాంధీ స్ఫూర్తితో నడుతుస్తున్నామని ప్రధాని మోడీ పదేపేద చెబుతున్నారు. పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వెనక గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. పల్లె పచ్చని చెట్లతో, స్వచ్ఛంగా కళకళలాడాలంటే అందరి సహకారం అవసరం. అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సి ఉంది. ఆర్థిక సంఘం, ఉపాధి నిధులు ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళితే గాంధీ కోరుకున్న గ్రామ స్వరాజ్యం వికసిస్తుంది. ఇకపోతే అందర్నీ కలుపుకుపోయేలా కార్యాచరణ ఉండాలి. అవసరమైన సందర్భాల్లో త్యాగాలకు సిద్ధపడే దేశం. పోరాటాలతో ముందుకు పోయే దేశం. అందర్నీ కలుపుకుపోయేటటువంటి అద్భుతమైన దేశం. పూలబోకే లాంటి గొప్ప దేశం. ప్రేమతో బతికేటటువంటి ఈ దేశంలో కొద్దిమంది దుర్మార్గులు.. వాళ్ల స్వార్థ, నీచ ప్రయోజనాల కోసం విషబీజాలు నాటే ప్రయత్నాలు చేస్తున్నారు. అది ఏ రకంగా కూడా సమర్థనీయం కాదు.. ఏ రకంగా కూడా సమాజానికి మంచిది కాదు. ఈ భారతదేశం విద్యార్థులుగా, యువకులుగా ఈ దేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దుకునే కర్తవ్యం యువత మీద ఉంది. విద్యతో పాటు సామాజిక విద్యను కూడా పెంపొందించుకోవాలి.

## నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా.. ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగలు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగుల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా.. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్ దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి.. పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా.. స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే.. అక్టోబర్‌లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

### మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్

చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.
పేదల కలలను చిదిమేస్తున్నారు

# ఇక్కడ పేదల గృహాలను కూల్చేస్తున్నారు

### శిథిలాలతో జీవితాలను వెతుక్కుంటున్నారు

### మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్ : ఇక్కడ పేదల గృహాలను కూల్చేస్తున్నారు. వారి కలలను చిదిమేస్తున్నారు. ఆ కూలిన ఇంటి శిథిలాలతో వారి జీవితాలను వెతుక్కుంటున్నారు అంటూ తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ను ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీకి సైతం ట్యాగ్ చేశారు. హైదరాబాద్ లో మూసీ నది ప్రక్షాళన కోసం అక్రమ కట్టడాలను తొలగిస్తుండగా.. అక్కడ కొందరు చిన్నారులు ఇంటి శిథిలాల వద్ద దీనంగా ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ వీడియోను పోస్ట్ చేస్తూ.. కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా శంకర్ నగర్, చాదర్‌ఘాట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇంటిని కూలగొడితే.. తమ చిట్టి చేతులతో అమాయకంగా ఒక్కొక్క రాయిని పేర్చుతూ పిల్లలు ఆడుకుంటున్నారు. మూసీ సుందరీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడి ఆక్రమణలను తొలగిస్తోంది. మూసీ ప్రక్షాళన ప్రభుత్వ ధ్యేయమంటూ.. అక్కడి ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ గృహాలను మంజూరు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్కడి నిర్వాసితులు కూడా ప్రభుత్వానికి సహకరించే స్థితి ప్రస్తుతం ఉందని చెప్పవచ్చు. మంగళవారం నుండి అక్కడి ఆక్రమణలను ప్రభుత్వం తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఇరువురు చిన్నారులు తమ ఇంటి శిథిలాల వద్ద ఆడుకుంటూ ఉండగా.. ఎవరో ఆ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ వీడియోపై మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. వారి గూడుని కూల్చేసారు.. వారి కలలను చిదిమేసారు.. ఆ కూలిన ఇంటి శిథిలాలలో వారి జీవితాలను వెత్తుకుంటున్నారు.. మంత్రులను వచ్చి చెప్పమనండి.. వీళ్ళు కూడా డబ్బులు తీసుకున్నారని, మీరొచ్చి ఆ చిట్టి తల్లులకు చెప్పండి.. మీ ఇళ్ళు కూల్చి, మాల్స్ కడుతున్నాము.. మీ బ్రతుకులు బాగుపడతాయని.. ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన అంటూ ట్వీట్ చేసి రాహూల్ గాంధీకి ట్యాగ్ చేశారు. కాగా ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు సైతం రాహూల్ గాంధీకి లేఖ రాశారు. వెంటనే కాంగ్రెస్ పెద్దలు స్పందించాలని, మీరు సాధించే తెలంగాణ అభివృద్ధి ఇదేనా అంటూ హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. అయితే మూసీ ప్రక్షాళన కోసం కూల్చివేతలు సాగుతుండగా.. కాంగ్రెస్ సర్కార్ పై బీఆర్ఎస్ విమర్శలను గుప్పిస్తోందని అన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**•అనుమతిలేని డ్రోన్ డిజె సౌండ్స్ పై చర్యలు సిపి ఏం శ్రీనివాస్**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు భారతియ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ 223 హైదరాబాద్ నగర పోలీసు చట్టం 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు డీజే డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింప రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ 223 హైదరాబాద్ నగర పోలీసు చట్టం 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# ఎంబీఏ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రభంజనం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జేఎన్టీయూహెచ్ ఎంబీఏ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ట్రినిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆదివారం ప్రకటించిన ఎంబీఏ ఫలితాలలో పెద్దపల్లి ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు జిల్లా మొదటి ర్యాంకులు సాధించి మరోసారి పెద్దపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలిపారు. భవాని 85%, సమీరా 75%, శరణ్య 75%, రమ్య 75%, శిరీష 75%, సాధించి అగ్రస్థానంలో నిలిచినారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరెందరినో డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్ విభాగధిపతి డాక్టర్ ఆరిఫ్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డా. మణి గణేషన్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నతమైన విద్యని తమ యొక్క అనుభవం మరియు నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల చే బోధించడం ద్వారా విద్యార్థులు ప్రతిరోజు జరుగుతున్న పాఠాలను క్షుణ్ణంగా నేర్చుకోవడంతోపాటు ప్రతిరోజు విద్యార్థులకు డైలీ టెస్ట్ నిర్వహిస్తూ వారు ఉత్తమ ఫలితాలు సాధించడం కొరకు కార్యచరణ చేసి దాని ఆచరించడం ద్వారా ఈరోజు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్పులు సాధించడం హర్షించదగ్గ విషయమని అంతేకాకుండా తమ యొక్క కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 75% పైన ఉత్తీర్ణత సాధించడం తమ యొక్క విజయంగా భావిస్తూ ఈ యొక్క ఘనతను మరియు ఉత్తమ ర్యాంకులను పెద్దపల్లి ప్రాంత తల్లిదండ్రులు గమనించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. తమ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఆదరించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డా. మణి గణేషన్, ఎవో సురేష్, హెచ్వోడి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య రామ్మోహన్ రెడ్డి, రమేష్, శ్రీలత, శ్రావణి, సన అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి, అక్టోబర్ 01: ( ది క్రైమ్ న్యూస్ ):** రంగంపల్లి లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తివ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలోసంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

# రైతులకు షరతులు లేకుండా వంద శాతం రుణమాఫీ చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని రైతులందరికి వంద శాతం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. జిల్లాలోని రైతులందరికి రుణమాఫీ చేయాలని కోరుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి కోరుకంటి చందర్ మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఎన్నికలు సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి రైతులందరికి రుణమాఫీ చెస్తమని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఇచ్చినమాటనునిలబెట్టుకోవాలనిఆయనడిమాండ్ చేసారు. కేసీఆర్ ప్రభుత్వంలో రుణమాఫి వచ్చిన వారందరికి ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు రఘువిర్‌సింగ్ దాసరి ఉషా తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**
**- ప్రిన్సిపల్ కృష్ణప్రియ**



**సుల్తానాబాద్, అక్టోబర్ 01 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లలు, విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాలు పూలతో బతుకమ్మలను తయారు చేసి పిల్లలతో కలిసి కోలాటంతో బతుకమ్మ పాటలపై నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఇది తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ కాకతీయ కాలంలో జరిగిన ఒక యదార్ధ గాధ ఆధారంగా ఈ పండుగ ఆచరణలోకి వచ్చిందని అన్నారు. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగేడు పూలు పలు రకాల పూలతో గుండ్రంగా పేర్చి మధ్యలో గౌరీ దేవిని పెట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక అని, మహిళలను ఒక్కచోటకు చేర్చి ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ బతుకమ్మ పండుగని విద్యార్థుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు





**సుల్తానాబాద్, అక్టోబర్ 01 ( ది క్రైమ్ న్యూస్):** పూలను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం కరెస్పాండంట్ హెచ్ఎం ఫాదర్ శౌరెడ్డి పేర్కొన్నారు. పాఠశాల ఆవరణంలో బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భారత దేశంలో పూలకు ఒక ప్రత్యేక పండగ వుండటం ప్రపంచ చరిత్రలో గుర్తించదగ్గ విషయం అన్నారు. వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నీటితో నిండి పోయి ఉంటాయని, రకరకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను ఆ నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా ఆ నీటికి ఒక ప్రత్యేక ఔషధ గుణం సంతరించుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో పూలలో అమ్మవారిని చూసుకుంటూ పండుగ జరుపుకోవడం మన సాంప్రదాయం అని అన్నారు. దసరా సెలవుల సందర్భంగా ముందస్తు పండుగ వేడుకలను చిన్నారుల మధ్య నిర్వహించుకోవడం చాలా ఆనందకరమన్నారు. చిన్నారులతో కలిసి పాఠశాల సిబ్బంది బతుకమ్మలను రంగురంగుల పూలతో అలంకరించి బతుకమ్మ పాటలను పాడుకుంటూ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు ధరించిన ట్రెడిషనల్ డ్రెస్ లు పలువుర్ని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ వినయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, రాకేష్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు, పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దూర విద్యలో అడ్మిషన్లకు 15 వరకు పొడిగింపు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో డిగ్రీ, పీజీ చేయడానికి అక్టోబర్ 15వ తేదీ వరకు అడ్మిషన్లకు పొడిగించామని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చేరడానికి ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు అర్హులని, పీజీ కోర్సులు చేయడానికి డిగ్రీ పాసైన వారికి కోర్సులు చేయడానికి అవకాశం కలదని తెలిపారు. దూర ప్రాంతాల వారు కూడా ఆన్లైన్లో అప్లై, చేసుకోవడానికి అవకాశం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డైరెక్టర్ ప్రొఫెసర్ సూచించారు. ఇతర వివరాలకు 8341385000 నంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే మంచిర్యాల, జైపూర్, ఉట్నూర్, చెన్నూర్, లక్షట్ పేట్, భూపాల్ పల్లి వారు కూడా అడ్మిషన్లకు అవకాశం ఉందని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు..



**జమ్మికుంట అక్టోబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్, ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకురాలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదేలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎల్ రవీందర్, డాక్టర్ ఈ రవి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎంఈఓను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**ఇల్లందకుంట అక్టోబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలానికి నూతనంగా వచ్చినటువంటి మండల విద్యాధికారి రాములు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడిశాల పరమేష్, గంగారపు మహేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# 2024 - 2025 ఆర్థిక సంవత్సరం మొదటి 6నెలలు ఉత్పత్తిని ప్రకటించిన ఆర్ఎఫ్ సిఎల్ సీజీఎం



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో 2024 - 2025 ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలలు ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటేడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. గడచిన 6 నెలలు (ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ 2024) లో కర్మాగారం 617600.43 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 216036.45 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 56481.30 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 133897.77 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 66436.92 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 43869.06 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 46529.91 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ కు 54349.02 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము. ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు గడచిన 6 నెలలో (ఏప్రిల్ 2024 సెప్టెంబర్ 2024)లో కర్మాగారం 617600.43 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## మహాత్మ మమ్ములను క్షమించు !

ఏటా గాంధీ జయంతి సందర్భంగా నివాళి అర్పించి మొక్కులు తీర్చుకుంటున్న నేతలు దేశ,రాష్ట్ర అభివృద్ధిలో మాత్రం గాంధీమార్గం అనుసరించడం లేదు. గాంధీ పేరు చెప్పి చేయాల్సిన దగుల్బాజీ పనులన్నీ చేస్తున్నారు. రౌడీలు రాజ్యమేలుతున్నారు. గాంధీ పాటించిన విలువల్లో ఇసుమంతయినా గ్రహించడం లేదు. అందుకే దేశం ఇన్నేళ్లయినా ముందుకు కదలడం లేదు. అధిక ధరలు, అక్రమాలు, అన్యాయాలు, అత్యాచారాలు పెరగిగి పోతున్నాయి. ఈ దశలో మన గడ్డమీద పుట్టిన మన మహాత్ముడిని, ఆయన ఆశయాలను విస్మరించడం సరికాదు. పాలకులు తమ దృష్టిలో ఒకింత గాంధీమార్గంపై దృష్టి సారిస్తే పల్లెలు, పట్టణాలు, రాష్ట్రం, దేశం బాగుపడగలదు. చిత్తశుద్ధి ఉంటే ఎంతటి కఠిన పరీక్షలయినా ఎదుర్కోవచ్చని గాంధీజీ నిరూపించారు. కొందరు అక్కడక్కడా తమ పాలనలో కొంత చిత్తశుద్ధిని ప్రదర్శించినా..దేశం మొత్తంగా ఈ ఆలోచన రావాలి. స్వాంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా ఇంకా దరిద్ర నారాయణులగానే అనేకులు మిగిలారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం తప్ప దేశాన్ని గురించి ఆలోచన చేయని నేతలు ఇవాళ రాజ్యమేలుతున్నారు. అప్పనంగా సంపాదించడం, అధికారం వెలగబెట్టడం అలవాటుగా చేసుకున్నారు. కనీసం గాంధీ మార్గంలో గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పం రావాలి. అహింసతో ప్రజలను ముందుకు తీసుకుని వెళ్లాలి. ప్రజలే తమ అధికారానికి కారకులు కనుక వారికి మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగాలి. నేటికీ గ్రామాల స్వయం సమృద్ధి సాధ్యం కాకపోవడానికి పాలకుల విధానాలే కారణం. గ్రామాలను సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టడంలో లేదా బలోపేతం చేయడం ఇంకా నినాదాలతోనే సరిపుచ్చుతున్నారు. అభివృద్ధి అన్నది నినాదంగా మిగిలిపోరాదు. గ్రామలను అభివృద్ధి చేస్తూ మౌళిక సదుపాయాల కల్పనలో ఖచ్చింతంగా ఓ విధాన నిర్ణయంగా సాగాలి. అప్పుడే గాంధీ మార్గంలో నడుస్తున్నామని చెప్పుకోవచ్చు. ఆయనకు నిజమైన నివాళి అర్పిస్తున్నామని చెప్పుకుంటున్న వారు ఇందుకు తగిన విధంగా అడుగులు వేస్తున్నామా అన్నది ఆలోచించాలి. కేవలం గాంధీని స్మరించడంతో ఆశయాలు నెరవేరవు. మహాత్ముడి ఆశయాలు నెరవేరాలంటే ఆయన ప్రవచించిన సిద్దాంతాలను కొంతయినా నెరవేర్చేలా యత్నించాలి. అధికారం ఉన్నా..నిధులు సమకూరుతున్నా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎందుకు మార్చలేకపోతున్నామో అన్నది నేటి పాలకులు ఆలోచించాలి. గాంధీజీ చెప్పిన చాలా విషయాలు నేటి ఉద్యమాలకు, ప్రభుత్వాల కు, దేశాలకు ఎజెండాలవుతున్నాయి. ప్రపంచానికి మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని చూపడమే కాకుండా గొప్ప ఆధ్యాత్మిక సంపదను వారసత్వంగా అందించారు. గాంధీజీ తన బోధనలు, నడవడి ద్వారా ప్రపంచానికి గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంపదను అందించారు. గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించిన తీరుతోనే ఆయనపై నేటికీ పరిశోధనలు కొనసాగుతున్నాయి. అనేక దేశాలు ఆయన చూపిన మార్గంలో పయనించే ప్రయత్నాలు చేస్తున్నాయి. సామాజిక కార్యకర్త అన్నా హజారే కూడా గాంధీ చూపిన అహింసామార్గంలోనే ముందుకు సాగి దేశంలో కదలిక తీసుకుని వచ్చారు. గాంధీ తర్వాత అవినీతి గురించి, రాజకీయాల్లో మార్పు వంటి అంశాలు జాతీయ అజెండా అయ్యాయి. అవినీతికి వ్యతిరేకంగా రాలేగాంవ్ సిద్దిలో ఉండే హజారే యావత్ దేశాన్ని కదలించాడు. ముఖ్యంగా ఈ తరం అంతా జాతీయ జెండాలతో ఆయన వెనుకే నిలబడింది. లాఠీ దెబ్బలు లేకుండా, హింసాపద్ధతలకు తావీయకుండా ఆయన జాతీయ జెండా చేత పట్టారు. గాంధీ టోపీ పెట్టారు. 'గాంధీనే నా మార్గం' అన్నారు. యావత్ దేశాన్ని తన వెంట నడిపించుకున్నారు. ఈ తరం నెత్తుల మీద గాంధీ టోపీలు పెట్టుకోవడానికి నాటి గాంధీ ఆలోచన, ఆచరణ తప్ప మరోటి కాదు. అంటే ఉద్యమాలు చేసే వారికి తరతమ బేధాలు లేకుండా ఉద్యమంలోకి వచ్చే స్ఫూర్తికి గాంధీనే పునాది అని గుర్తించాలి. నేటి రాజకీయ నాయకులు బాపూను తలచి దండలు వేయడం తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు. ఈ దేశం ఎంతో ప్రగతి సాధించడానికి అవకాశం ఉన్నా స్వార్థ రాజకీయాల కారణంగా ముందుకు సాగలేకపోయాం. ఆ సంకల్పంతో ఆయనకు నివాళి అర్పిస్తే బాపూ కూడా ఆనందిస్తాడు. తాను నమ్మిన అహింసా సిద్ధదాంతం కావచ్చు లేదా... ఉద్యమపంథా కావచ్చు...ఆచరించి బ్రిటిషు వారికి వ్యతిరేకంగా గాంధీ దేశం కోసం పోరాటం చేశారు. బ్రిటిషు వారిచేతనే భేష్ అన్పించుకోవడమే గాకుండా వారిని గడగడలాడించారు. గాంధీ ప్రత్యేకత అంటే అదే. ఆయన తను చెప్పిన సిద్దాంతాన్ని ఆచరించారు గనుకనే అశేషమైన ప్రజల మద్దతు సాధించగలిగారు. దేశ ప్రజల ఆలోచన స్థితిని, వారి చైతన్యాన్ని గుర్తించి వారిని ఉద్యమంలోకి రప్పించాలో గ్రహించిన గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. అందుకే ఆయన నాటి భారత సమాజాన్ని కదలించేందుకు చాలా చిన్నచిన్న విషయాలనే ఎంచుకున్నారు. అంతే కాదు ప్రజల నిత్య జీవితంపై ప్రభావం చూపించే ఉప్పును ఉద్యమానికి ఆయుధం చేసుకున్న ధీశాలి. నిత్యావసరాలను, అత్యంత ప్రభావం చూపే అంశాలే ఆయన ఉద్యమ ఇతి వృత్తాలు. అందుకే దండి ఉప్పు సత్యాగ్రహం యావత్ దేశాన్ని కదలించింది. అందుకే అంతకు ముందు ఎంతో మంది స్వతంత్ర ఉద్యమాన్ని నడిపినా గాంధీకి ముందు గాంధీ తర్వాత అనే విభజన రేఖ వచ్చింది. అంతలా ఉద్యమాలను, ప్రజలను, పాలకుల ను గాంధీ ప్రభావితం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్లవారిని తరిమి కొట్టేందుకు ఎలాంటి ఆయుధాలు అక్కర్లేకుండా ముందుకు సాగిన ఉక్కు సంకల్పం గాంధీ సొంతం. నాడు బ్రిటిషు ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి ఆయన అహింసను ఆయుధంగా చేసుకున్నాడు కనుకనే బలవంతులైన వారిని ఎదిరించ గలిగారు. ప్రజలు కూడా ఎక్కడిక్కడా అహింసతో అడ్డుకున్నారు. గోచీ పెట్టుకున్న ఈ పెద్దాయన తో తమకు పేచీ లేదని బ్రిటిషు పాలకులు భావించేలా చేశారు గాంధీ. కానీ ఆయనే తన శాంతియుత పద్దతులతో బ్రిటిషర్లను గడగడలాడించాడు. ఆనాటి ఉద్యమాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు గాంధీ పట్ల ఆరాధ్య భావం పెంచుకున్నారు. ఆయన ఉద్యమానికి ముగ్ధులయ్యారు. ఇంతటి అసాధారణ ప్రతిభ కలిగిన ఓ వ్యక్తి రక్త మమాంసాలతో ఈ భూమ్మీద జీవించాడంటే నమ్మలేకపోతున్నా మంటూ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యలు మహాత్ముడి గొప్పతనానికి నిదర్శనాలు. తాను చెప్పిన సిద్దాంతాన్ని ఆచరించి చూపిన మహనీయుడు బాపు. ప్రజలను తమ సమస్యల పట్ల ముందుకు తీసుకుని వెళ్లాలన్న విషయాలను సూటిగా, భక్తి మార్గంలో, నైతిక మార్గంలో బోధించారు. ఆవే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టాయి. చెప్పిన సిద్దాంతాలను ఆచరించడం వల్లనే ప్రపంచ చరిత్రలో ఆయన చిరస్మరణీయమైన వ్యక్తిగా నిలబడ్డాడు. ఆయన మనగడ్డమీద పుట్టడం మన అదృష్టం. ఆయనకు నివాళిగా దేశ పాలకలుఉ సత్ సంకల్పంతో పనిచేస్తారని ఆశిద్దాం.

# నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ



## ఆహార్యంతో పాటు.. అనుసరణలో ప్రత్యేకత

## గాంధీ రాకతో మారిన ఉద్యమ స్వరూపం

న్యూఢిల్లీ : గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా యుతంగగా ఆయన చేసిన పోరాటం నేటికీ అనుసరణీయంగా మారింది. గాంధీ వచ్చిన తరవాతనే స్వతంత్ర ఉద్యమం 1920ల తర్వాతనే బలంగా ప్రారంభం అయింది. చాలా ప్రభావవంతంగా గాంధీజీ దూసుకొచ్చారు. ఏయే అంశాలను తీసుకుంటే ప్రజలు కదులుతారు. ప్రజలను ఎట్లా ఉద్యమంలోకి రప్పించాలి. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అభిమానించే గోఖలే స్థానాన్ని భర్తీ చేయాలనుకున్నారు. కొల్లాయి కట్టిన గాంధీని చూస్తే ఇవాళ నిర్లిప్తంగా అనిపించవచ్చును కానీ, అది ఆయన తన రాజకీయ లక్ష్యసాధనకు ఎంచుకుని ధరించిన ఆహార్యం. ఆయన తనను తాను ప్రజల ముందు నిలబెట్టుకోవడానికి తనకంటూ ప్రత్యేకతను సాధించారు. బలహీనుడిలాగా, బాధితుడిలాగా, ఒక గ్రామీణ భారతీయుడి రూపురేఖలకు దగ్గరగా ఉండాలనుకున్నాడు. ఇలా చెప్పిన సిద్దాంతాలను ఆచరిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు తీసుకుని పోవడం ద్వారా బలమైన బ్రిటిషర్ల నుంచి దేశ దాస్య శృంఖలాలను తెంచగలిగారు. ఆయన ఏదైతే చెప్పారో..దానినే అనుసరించారు. తిలక్, చంపారన్, రౌలట్ చట్టం, సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమం ఈ వరుస సందర్భాలతో తనను తాను నిలబెట్టుకున్నాడు. అహింసను ఊతకర్రగా చేసుకుని విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, అస్పృశ్యతా నివారణ వంటి కార్యక్రమాలను ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి విస్తృతమైన పునాదిని నిర్మించారు. జాతీయోద్యమాన్ని ఏకోన్ముఖంగా తీసుకుని పోవడానికి ఆయన అనుస రించిన అనేక పద్ధతుల్లో తన ఆహార్యం కూడా ఒకటి. అలాంటి వారినే తన వెంట ఉంచుకున్నారు. వారిని మాత్రమే ప్రోత్సహించారు. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవభావాలున్న వారు ఆయనను అనుసరించలేక పోయారు. బ్రిటిషర్ల దాష్టీకాన్ని ఎండగడుతూ వారికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమం 1857లో ఉవ్వెత్తున ఎగిసినా దానికి ఓ ఉద్యమ పంథా లేదనే చెప్పాలి. అక్కడక్కడా వచ్చిన నిరసనలు బ్రిటిషర్లపై ఉద్యమించడానికి ఊతమయ్యాయి. అయితే గాంధీ ప్రవేశం తరవాతనే ఉద్యమం ఓ పద్దతిలో ముందుకు సాగిందనే చెప్పాలి. ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం లేదా తిరుగుబాటు దీర్ఘకాలం పాటు, బహుముఖంగా సాగింది. ఏ ఒక్కరి నాయకత్వంలో ఆది సాగలేదు. అనేకమంది తిరుగుబాటుదారులు తమకుతాముగా ముందు నిలబడి బ్రిటిషర్లను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అందుకే ఆనాటి పోరాటం లేదా జాతీయో ద్యమం పతాకస్థాయికి చేరలేదు. భగత్‌సింగ్ వంటి యోధుల ఉరిశిక్షల విషయంలో కానీ, దండి సత్యాగ్రహం సందర్భంగా చౌరాచౌరీలో ప్రజాగ్రహం విషయంలో కానీ గాంధీ తన మూల సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఉద్యమంలో హింస చెలరేగితే అనేక ఇతర సందర్భాలలో జనం ఆవేశాలను చల్లార్చిన తరవాతనే ముందుకు కదిలారు. తాను హిందువునే కానీ భారత సమాజం మత సమాజంగా ఉండకూడ దంటారు. సంపన్నులైన వారు సమాజ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించి, ఇతరులను ఆదుకోవాలం టారు. మొత్తం మీద ఉద్యమానికి నైతికతను జోడించడం ద్వారా, కొత్త రాజకీయ వ్యూహరచన చేశారు గాంధీ.నాటి అతివాద హైందవ శక్తులు, కమ్యూనిస్టులు కూడా ఎవరి కారణాలకు వారు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి విముఖంగా ఉన్న కాలంలో, గాంధీ క్విట్ ఇండియా నినాదానికి సిద్ధపడ్డారు. దేశవిభజన మాత్రం గాంధీ చరిత్రలో ఓ మచ్చగా మిగిలింది. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అక్కడ అవమానానికి గురైన తరవాత ఈ తెల్లవారి అహంకారాన్ని అణచివేసేందుకు భారత జాతీయ ఉద్యమంలో కీలకభూమిక కావాలన్న సంకల్పంతోనే రంగంలోకి దిగారు. తనకంటూ ప్రత్యేకతను రూపొందించుకుని బలవంతుడైన శతృవును బలహీనమైన వ్యక్తిగా కనిపిస్తూనే ఎదరించే సాహసం చేసాడు. దక్షిణాఫ్రికాలో రైలుబండిలో ఆయనకు ఎదురైన చేదు అనుభవం నుంచి, బ్రిటిష్ పాలనలో మనిషిగా, భారతీయుడిగా తనకు హక్కులు లేవని గుర్తించాడు. అంతే కాదు, భారతీయుడు కావడం వల్లనే తనకు మానవహక్కులు లేవని తెలుసుకున్నాడు. ఈ తెలివిడిని భారతదేశంలోని కులవ్యవస్థకు అన్వయించి చూడాలని ఆయన అనుకోలేదు. డర్బన్ నగరంలో ఫీనిక్స్ ఇంట్లో ఉన్నప్పుడు, అతిథి ఉపయోగించిన మరుగుదొడ్డి శుభ్రం చేయనందుకు భార్య కస్తూర్బాను చలిరాత్రిలో తెల్లవార్లూ ఇంటివెలుపల ఉంచి శిక్షించాడు గాంధీ. ఆమె ఆ శిక్షను ఎంతో నిష్ఠగా అనుభవించడం చూసి, ఆయనకు సహనం, అహింసల గొప్పతనం తెలిశాయని అంటాడు. భారతదేశంలో అప్పటికే ఉన్న విప్లవ ధోరణులను మినహాయించడానికే అహింసను ఒక ప్రధాన ప్రాతిపదికగా ఆయన తీసుకున్నారని అనుకోవాలి. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వారి చర్యలను అంగీకరించ లేదు. వారితో తనకు పొగదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

## స్వదేశీ ఉద్యమం కోసం పరితపించిన గాంధీ

### గ్రామీణ వికాసానికి గాంధీ మార్గమే శరణ్యం

న్యూఢిల్లీ : స్వదేశీ ఉద్యమం ద్వారా మాత్రమే భారత్ ఒక బలమైన, స్వయంసమృద్ధ దేశంగా రూపొందగలదని ఆయన ఆనాడే ప్రవచించారు. ఈ నేపథ్యంలో నేడు భారత్ స్వదేశీ ఉద్యమ బాటలోనే ముందడుగు వేస్తోంది. దీంతో చిన్న పరిశ్రమల వికాసానికి ఒక అవకాశం లభించింది. ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో గ్రామీణులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి వీలు కలిగింది. స్వదేశీ విధానంతోనే దేశం స్వయంసమృద్ధం కావాలనే గాంధీజీ ఆకాంక్షకు అనుగుణంగా చాలాకాలం తర్వాత మనం వేసిన అడుగులు సత్ఫలితాలనిస్తున్నాయి. నేడు ప్రజల్లోనూ స్వదేశీపై అవగాహన పెరుగు తుండటం ఎంతో హర్షణీయం. మన గ్రామాలన్నీ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలి. ఈ బృహత్ కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం 'పరిశుభ్ర భారతం' (స్వచ్ఛ భారత్) వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల గ్రామాలు, నగరాలు శుభ్రంగా తయారవుతున్నాయి. గ్రామీణ సంస్కరణల్లో పరిశుభ్రతకు స్థానం లేకపోతే మన గ్రామాలు చెత్తబుట్టల్లా మిగిలిపోతాయని గాంధీ చెప్పేవారు. గ్రామీణ పరిశుభ్రత ప్రజాజీవనంలో అవిభాజ్యం. ఇది అవసరమేగానీ, ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టం. ఇందుకోసం మనం కఠోరంగా శ్రమించడమే గాక అపరిశుభ్రత నడుమ జీవించే మన చిరకాల అలవాటును త్యజించి తీరాలి. ఇక ప్లలెల తరహాలోనే పట్టణాల పరిశుభ్రత గురించి కూడా గాంధీజీ ఆలోచించేవారు. ఈ విషయంలో నగరాల పరిశుభ్రతకు పవిత్రతను ఆపాదించే పాశ్చాత్య దేశాల నుంచి మనం నేర్చుకోవచ్చునని, ఆయన చెప్పేవారు. ఈ విధానాన్ని మనమింకా అలవరచుకోవాల్సి ఉంది. గాంధీజీ ప్రబోధాలు అజరామరం. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరీక్షించి నిర్ధారించుకున్న తర్వాతే జాతిపిత వాటిని బోధించడం ఇందుకు కారణం. స్థల,కాలాలతో నిమిత్తం లేకుండా ఆయన ప్రబోధాలు నిత్యం అనుసరణీయాలు. ఆ మేరకు గాంధీమార్గం అత్యుత్తమం.. అత్యంత శాశ్వతమని ప్రపంచం గ్రహిస్తోంది.యుద్ధాలు జరుగుతున్నకాలం. బాంబులతో జనాలను లేకుండా చేస్తున్న రోజలు. బాంబు దాడులతో దేశాలన్నీ అతలాకుతలం అవుతున్నాయి. ఈ క్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధాల ప్రభావశీలత ఎంతటిదో నేడు ప్రపంచమంతటా రుజువైంది. సముద్రమంతటి విశాలమైన ఆయన ఆలోచనా దృక్పథం సాయంతో విశ్వ జనావళి తమ సమస్యల చిక్కుముడులను విప్పు కుంటోంది. ఆయుధ పోటీ నడుమ చిక్కుకుపోయిన ప్రపంచం ఈనాడు గాంధీ సిద్దాంతంపై గాఢమైన విశ్వాసం ప్రదర్శిస్తోంది. యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించజాలవని ప్రజలు అర్థం చేసుకోక తప్పని పరిస్థితి నేడు ఏర్పడింది. ప్రపంచంలో హింసాత్మక విప్లవాలు ఏ మార్గాన్నీ చూపలేకపోయాయి. అనివార్యంగా అనుసరించదగిన అత్యుత్తమ మార్గం సత్యాగ్రహం, అహింసేనని కాలమే స్పష్టంగా నిరూపించింది. తదనుగుణంగా భిన్నాభిప్రాయాలను, నిరసనను వ్యక్తం చేయడానికి ప్రత్యామ్నాయ, మానవీయ మార్గం ఒకటి ఉందని విశ్వ మానవాళి, వ్యవస్థలు లేదా దేశాలు విశ్వసిస్తుండ టం తిరుగులేని వాస్తవం. గాంధీజీ ఆలోచనలోని ఔచిత్యం కాలంతోపాటు ముందుకు సాగుతోంది. ప్రస్తుతకాలంలో పర్యావరణ పరిరక్షణ అనేది అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రాధాన్య సమస్యగా పరిణమించింది. పర్యావరణ పరిస్థితులు దిగజారటంపై ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మేధావులు, ఉద్యమకారులు ఆందోళనలు చేస్తున్నారు. అయితే, పర్యావరణం గురించి జాతిపిత మహాత్మాగాంధీ తనదైన సిద్ధాంతాన్ని ఏనాడో ఆవిష్కరించారు. పర్యావరణం అనే మాట బాపూజీ కాలంలో వాడుకలో లేనప్పటికీ ఆయన దార్శనికత ఎంతో ముందుచూపుతో ఉండేది. అందుకే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులను అప్పట్లోనే అంచనా వేయగలిగిన ఆయన ఎంతగానో ఆందోళన వెలిబుచ్చారు. 'ప్రతి ఒక్కరి అవసరాన్నీ తీర్చగలిగినంత ప్రకృతి వనరులు ఈ భూమ్మీద ఉన్నాయి... అంతేగానీ దురాశను తీర్చగలిగినంతగా కాదు' అని గాంధీజీ విశ్వసించారు. 'స్వాస్థ్యకీ కుంజీ' అనే వ్యాసంలో పరిశుభ్రమైన గాలి గురించి ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.

## తెలంగాణ ఉద్యమంలో ముందున్న గాంధీ


### అహింసా విధానంలో రాష్ట్రం సాధన

### కేజ్రీవాల్ విజయం వెనకా గాంధీ మార్గమే

హైదరాబాద్ : నేటి ఆధునిక సమాజంలో గాంధీ ఉద్యమ పంథాను ఎంచుకున్న కారణంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం అయ్యింది. దేశంలో ఎక్కడైనా ఇప్పుడు గాంధీ సూచించిన గ్రామీణ ఉద్యమాన్ని తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని నేతలు కూడా ప్రకటిస్తున్నారు. ఈ మధ్య గాంధీకి తగిన గౌవరం దక్కడం లేదని కూడా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం సొంతం గాంధేయ మార్గంలోనే నడిచింది. అహింసామార్గంలో కేవలం నిరసనలు, అరెస్టలతో ఉద్యమాన్ని గాంధీ అహింసామార్గంలో పయనించేలా చేయడంలో ఉద్యమకారులు కృతకృత్యులయ్యారు. అయితే ఆనాడు గాందీకి ఎదురైన సంఘటనలు తెలంగాణ ఉద్యమంలోనూ కానవచ్చాయి. బలిదానాలు ఇందులో ప్రధానంగా చెప్పుకోవాలి. తెలంగాణ కోసం ఎలుగెత్తిన ఎందరో యువకిశోరాలు తమ జీవితాలను త్యాగం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న కెసిఆర్ కావచ్చు, ప్రొఫెసర్ కోదండరామ్ కావచ్చు..యాత్ తెలంగాణ ప్రజలు గాంధీ అనుసరించిన అహింసామార్గంలోనే ముందుకు సాగారు. అందుకే ఎక్కడా హింసకు తావులేకుండా ఉద్యమం సాగి విజయం సాధించింది. ఇది ప్రపంచానికి మరోమారు గాంధీ గొప్పతనానికి నిదర్శనంగా నిలిచింది. గాంధీ పేరు ఎత్తుకున్న తర్వాత ప్రభుత్వాలు ఏమీ చేయలేక పోయాయి. పైగా ప్రజలు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా రోడ్లపైకి వచ్చి ఉద్యమించారు. ఇది మన కళ్ల ముందు జరిగిన చరిత్ర. ఈ ఉద్యమం విజయం సాధించింది. 1952 కానీ, 1969 ఉద్యమాల్లో గాంధీ సిద్దాంత ప్రస్తావన లేదు. అందు వల్ల నాటి ప్రభుత్వాలు ఆనాటి ఉద్యమాన్ని అణిచివేయగలిగాయి. ఈ సారి ఉద్యమంలో గాంధీ ముందు వరుసలో ఉన్నారు.

## ఆశనే మనిషిని ముందుకు నడిపిస్తుంది!

తిరుమల : రేపటి రోజున సంతోషం పొంచి ఉందన్న ఆశతో జీవించాలి. అదే జీవన రహస్యం. అర్ధరాత్రి వేళ... భయానకంగా ఉరుముతూ మెరుస్తూ ఉంది. వాతావరణం. గాలీ, వాన! అప్పుడప్పుడూ మెరిసే వెలుగులో మాత్రమే పరిసరాలు కనిపిస్తున్నాయి. ఎక్కడో పిడుగు పడింది. క్షేమంగా క్షణం గడిస్తే చాలు, అన్నట్లుంది వాతావరణం.బిక్కుబిక్కుమంటూ ఓ పాకలో తల దాచుకున్నాడో ఒంటరి యాత్రికుడు. అయినా అతడి మస్తిష్కం వట్టిపోలేదు. ఆశాకిరణాలతో ప్రకాశమానంగా ఉంది. ఎందుకంటే ప్రస్తుత వాతావరణం భీతిగొల్పు తున్నప్పటికీ... అది శాశ్వతం కాదు! కాసేపట్లో గాలివాన వెలుస్తుంది. ఇంకా కొన్ని ఘడియల్లో అలముకున్న కారుచీకటి సైతం వీడిపోతుంది. భానూదయం అవుతుంది. ప్రపంచం తేటపడుతుంది. దైనందిన వ్యాపకాలు ఊపందుకుంటాయి. అదే ప్రపంచ, జీవిత పోకడ! అదే ఆ యాత్రికుడికి తెలిసిన జీవన రహస్యం! అందుకే భవిష్యత్‌పై ఆశతో ఏకాగ్రతతో ఏదైనా పనిచేయాలి. ముందుగా దానిపై ఇష్టం పెంచుకోవాలి. దృఢమైన సంకల్ప ంతో మనిషి ఎప్పుడైతే సర్వశక్తుల్ని ఒక పనిమీద కేంద్రీకరిస్తాడో దాన్ని అప్పుడే అతడు విజయవంతంగా పూర్తి చేయగలు గుతాడు. ఏకాగ్రతకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. భక్తుడు ఎప్పుడైతే భగవంతుడి పట్ల ప్రేమను పెంచు కుంటాడో అప్పుడు అతడి మనసు భగవంతుడి గురించి ఆలోచించడం ప్రారంభిస్తుంది. ఎందు కంటే, మనం దేన్ని ప్రేమిస్తామో సహజ ంగా దానిమీదే మనసును ఏకాగ్రం చేస్తాం. మనసు దేనిపై ఏకాగ్రమవు తుందో దాని లక్షణాలే పుణికిపుచ్చు కొంటాం. భగవంతుడిపై మనసును ఏకాగ్రం చేసినప్పుడు భగవం తుడి లక్షణాలే జీర్ణించుకుంటాం. భగవద్గీత వాటినే దైవీ సంపద అని పేర్కొంది.



ఆధ్యాత్మికం

# వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

- సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వయోవృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వయో వృద్ధులను గుర్తించి వారికి ఐడి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- సమస్యను పక్కదారి పట్టించేందుకే హైడ్రా డ్రామ
- మరింత ఉత్సాహంగా రెండో విడత సభ్యత్వం
- బిజెపి నేత దుగ్యాల ప్రదీప్ కుమార్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు తీరుతాయని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడంలేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ధ్వజమెత్తారు. రెండో విడత సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రముఖులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, రైతు రుణమాఫి, 24గంటల కరెంటు హామీలు మాటలకే పరిమిత అయ్యాయని, ఆరు గ్యారెంటీలు అటకెక్కాయయని విమర్శించారు. హామీల అమలు విషయాన్ని పక్కదారి పట్టించడం కొరకే హైడ్రా డ్రామాకు రేవంత్ రెడ్డి తెరలేపారని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌ను వెంటాడుతాం : తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వదలబోమని, అనుక్షణం వెంటాడుతామని ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కితే ఎలా ఉంటుందో ఇప్పటికే కాంగ్రెస్ నేతలకు అర్థం అయ్యిందని, సినిమా క్లైమాక్స్ ప్రజలు చూపించ బోతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్సాహంగా సభ్యత్వ నమోదు: జిల్లాలో ఇప్పటివరకు 20వేల సభ్యత్వ నమోదు పూర్తయ్యిందని, రెండో విడతలో మరో 30వేల సభ్యత్వాన్ని నమోదు చేయబోతున్నట్లు ప్రదీప్ కుమార్ తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు విశ్వవ్యాప్తంగా ఉన్న యువతను ఆకట్టుకుంటున్నాయని, దీంతో సభ్యత్వ నమోదులో యువత పెద్దమొత్తంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని వివరించారు. గత సభ్యత్వం కంటే మరింత ఎక్కువ మంది సభ్యులను చేర్చి రికార్డు సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోగాల కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, సోమారపు లావన్య, సభ్యత్వ నమోదు నియోజకవర్గం ఇంచార్జీ ఆరుముల్ల పోషం, క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు, వివిధ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లూబెల్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్1(ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా బంతి మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది ఈ బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆడపడుచులు అంతా ఘనంగా ఆనందోత్సాహాలతో వారి పుట్టినింట్లో జరుపుకునే వేడుక బంధాలను అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం ఈ బతుకమ్మ పండుగ మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై తొమ్మిది రోజులపాటు ఆనందంగా ఆడి పాడి చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుంది అని బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి వివరించారు మహిళా ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చారు అనంతరం అందరూ బతుకమ్మలు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిరుదు ఆశయ సాధనకు కృషి చేస్తాం: ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, అక్టోబర్ 01( ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మంగళవారం బిరుదు జయంతి సందర్భంగా సుల్తానాబాద్ లోని ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 55మంది మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిరుదు సతీమణి సుశీల, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 1 (క్రైమ్ న్యూస్):** సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భముగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ చిట్స్ ఆధ్వర్యములో పదకొండు మంది రక్తదానం చేశారు . రెడ్ క్రాస్ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు వయస్సు నిండిన వారు, అరవై సంవత్సరాల వయస్సు వారు ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయవచ్చని వారు తెలిపారు. యూవత ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్లడ్ డొనేషన్ చేయవచ్చు అని పిలుపు ఇచ్చినారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, సెక్రటరీ రాధాకృష్ణ రెడ్డి, డాక్టర్ ఎం ఎల్ ఎన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ చిట్స్ మెంబెర్స్ సి .హెచ్ సత్యనారాయణ రావు, చంద్ర శేఖర్, శ్రీనివాస్ గౌడ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉండేడ మాజీ సర్పంచ్ కుటుంబన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ఎండపల్లి, అక్టోబర్ 01(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఉండేడ గ్రామ మాజీ సర్పంచ్ సుధగోని శ్రీనివాస్ – లావణ్య తండ్రి సుధగోని రాజయ్య అనారోగ్యంతో 6రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, వ్యాల్ల రాంరెడ్డి, గాజుల మల్లేశం, గంధం తిరుపతి, గంధం రవి, గంధం కిరణ్, శ్రీనివాస్, పందిల్ల రాజిరెడ్డి, వ్యాల్ల హరీష్ తదితరులు ఉన్నారు.

## ఏకశిలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు







**హుజురాబాద్ అక్టోబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ, దసరా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ పేరు చెప్పగానే ముందుగా గుర్తుకు వచ్చేది బతుకమ్మ పండుగ అని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నిలువెత్తు బతుకమ్మను పేర్చి, గౌరీ దేవికి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉపాధ్యాయునిలు బతుకమ్మ ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని శ్రీరాముడు దశమి నాడు రావణుడిని సంహరించాడని, పాండవులు వనవాసం వెళ్తూ ఆయుధాలను జమ్మి వృక్షం పై నుంచి తిరిగి తీసి విజయం సాధించారని, రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దూడల నరేష్ , స్టాఫ్ ఇంచార్జ్ శరత్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భగవతి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు






**కరీంనగర్ టౌన్, అక్టోబర్1(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ సంబరాలను స్థానిక భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తయారు చేసిన బతుకమ్మలతో అలరించారు. వివిధ వేషధారణలతో ఎంతో ఆకట్టుకున్నారు. వైవిధ్యమైన బతుకమ్మ పాటలతో మంచి మంచి నృత్యాలతో అలరించారు. తెలంగాణ పూల పండుగ అయిన బతుకమ్మ 9 రూపాలను కూలంకషంగా ఆటపాటల రూపంలో విద్యార్థులు వివరించారు. తెలంగాణ ప్రజానికానికి ఎంతో ముఖ్యమైన బతుకమ్మ ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పాటలతో చిన్నారులు మురిపించారు. మన తెలంగాణ సంస్కృతి సంద్రాయాలను ప్రతిబింబించే విధంగా బతుకమ్మ పండుగ నిలుస్తుంది. చిన్నారులు బతుకమ్మలను తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులంతా కూడా బతుకమ్మ విశిష్టతను, పూల యొక్క గొప్పదనాన్ని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానికానికి రమణరావు, విజయలక్ష్మి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆహ్లాదంగా బతుకమ్మ ఆటలలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ శాసన సభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు




**పెద్దపల్లి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప టెంపుల్ కూడలి వద్ద మంగళవారం ప్రముఖ న్యాయవాదు, బిసి నాయకులు ఉప్పురాజు ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి గోగాని సారయ్య గౌడ్, ఉప్పు రాజు, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన బిరుదు రాజమల్లు, సుల్తానాబాద్ గ్రామపంచాయతీ కారోబార్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, గ్రామ సర్పంచ్ నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగిన గొప్ప బీసీ నాయకుడని అన్నారు. ఎంతోమంది బీసీలను నాయకులుగా తీర్చిదిద్దారని, ఆయన నాయకత్వంలోనే తామంతా ఎదిగామని తెలిపారు. ప్రతి ఒక్కరిని ప్రేమతో, ఆప్యాయతతో పలకరించేవారని, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నా తమ్మి అంటూ భరోసా ఇచ్చేవారని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయనతో గడిపిన మధుర స్మృతులు తమ హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు. ఆయన సుల్తానాబాద్ గ్రామ సర్పంచ్ గా, ఎంపీపీగా, ఎల్ఎంబి చైర్మన్ గా, ఎమ్మెల్యేగా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వచ్చే జయంతి నాటికి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిలో బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, తాడూరి శ్రీమాన్, తూముల సుభాష్ రావు, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్, కలవల శంకర్, గండు రంగయ్య, దొడ్డుపల్లి జగదీష్, కనకయ్య, తాళ్ల కళ్యాణ్, విజయ సింగ్ భాష, తాజ్ మస్తాన్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### గర్భం దాల్చినప్పటి నుంచి పిల్లల ఎదుగుదల వరకు

# ఎంసిహెచ్ ద్వారా సంపూర్ణ వైద్య సేవలు

- జిల్లాలో గణనీయంగా మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం 203 ప్రసవాలు నిర్వహించామని, అంతే కాకుండా ఆర్థోపెడిక్ సంబంధించి 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 130 ప్రసవాలు జరిగేవని, ఆగస్టు నెల 198 ప్రసవాలు జరగగా, సెప్టెంబర్ మాసంలో 203 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషిచేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్,ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలోని గర్భిణీలను ట్రాక్ చేస్తూ వారికి ఆశా, ఏఎన్ఎం లను ఆటా చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచుతున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామని అన్నారు. ఓపి అధికంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.గైనికల్ సేవలే కాకుండా మిగిలిన విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్థోపెడిక్ లో తీసుకున్న చర్యల కారణంగా సెప్టెంబర్ నెలలో 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. డెంటల్ సర్జరీలు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలో కంటి ఆపరేషన్స్ నిర్వహించ గలమని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో నూతనంగా 8 మంది వైద్యులు జాయిన్ కావడం జరిగిందని, ప్రతి విభాగంలో అవసరమైన మేర వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రి లో జరిగిన డెలివరీ లకు కూడా ఫొటొథెరపి యూనిట్ ద్వారా చికిత్స చేస్తున్నామని ,ఇది మన పని తీరుకు నిదర్శనమని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో ఏమైనా ప్రాబ్లం ఉంటే సూపరింటెండెంట్ నీ సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు .ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆర్థిక స్థోమత ఉన్న పేషంట్స్ పేయింగ్ రూమ్స్ మరియు ఎసి రూమ్స్ తీసుకోవచ్చని తెలిపారు.జిల్లా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా పుట్టిన పిల్లల్లో ఏదైనా లోపాలు ఉంటే వాటి చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని





తెలిపారు.ప్రైవేటు లో 3000 రూపాయల విలువ గల టిఫ్ఫా స్కాన్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. పైన తెలిపిన సౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డి ఎం హెచ్ వో డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ రవీందర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖని నారాయణ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** నారాయణ పాఠశాలలో జీఎం గోపాల్ రెడ్డి ఆదేశాలతో ఏజీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో గోదావరిఖని నారాయణ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరకు చేర్చి ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అనుబంధాలను కలుపుతూ సంప్రదాయాలను నేర్పించే పండుగ ఇది అని రేపటి నుంచి అంటే అక్టోబర్ 2 నుంచి బతుకమ్మ పండుగ సంబరాలు మొదలు కాబోతున్నాయి అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ జోన్ ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ రవళి ప్రియ మాట్లాడుతూ వినాయక చవితితో అబ్బాయిల పండుగ సంబరాలు అయిపోయాయి అని ఇప్పుడు ఆడబిడ్డల వేడుక మొదలు కాబోతుంది అని అన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం అవుతాయి అని తొమ్మిది రోజుల పాటు ఆడపచులు, అమ్మలక్కలు అందరూ అందంగా ముస్తాబై ఒక చోటుకు చేరి బతుకమ్మ పండుగ జరుపుకుంటారు అని దుర్గాష్టమితో బతుకమ్మ ముగుస్తుంది అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలాల గట్ల వెంబడి దొరికే గడ్డి పూల దగ్గర నుంచి బంతి, చామంతి, గులాబీ పూల వరకు అన్నింటినీ బతుకమ్మలో పేర్చుకుంటారు. ఈ తొమ్మిది రోజులు పూల పండుగ చూసేందుకు రెండు కళ్ళు సరిపోవు. పెళ్ళయిన ఆడపిల్లలు తమ పుట్టింటికి వచ్చి బతుకమ్మ సంబరాలు చేసుకుంటారు. తంగేడు, గునుగు, చామంతి, బంతి, సీత జడ, గుమ్మడి పువ్వులతో పాటు అనేక రంగు రంగుల పూలు ఇందులో ఉపయోగిస్తారు అని అన్నారు. అకాడమిక్ డీన్ ఆంజనేయులు మాట్లాడుతూ ఎక్కడెక్కడో ఉన్న వాళ్ళందరూ సొంత ఊర్లకు చేరుకుంటారు. నేటి బిజీ లైఫ్ లో అందరూ ఉద్యోగాల పేరిట వేర్వేరు ప్రదేశాలలో స్థిరపడిపోయారు అని బతుకమ్మ కోసం అందరూ ఆనందంగా సొంత ఇంటికి, సొంత ఊరికి చేరుకుంటారు. ఒక్క చోటుకు చేరి బతుకమ్మ వేడుకను జరుపుకుంటారనీ, అందుకే ఇది అనుబంధాల పండుగగా కూడా మారింది అని అన్నారు. చుట్టాల రాకతో ఇల్లు కూడా కళకళాడిపోతాయి. అలాగే సంస్కృతి సాంప్రదాయాల గురించి ఈ తరం వారికి కూడా తెలుస్తుంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ బతుకమ్మ చుట్టూ చేరి జానపద గీతాలు ఆలపిస్తూ లయబద్ధంగా నృత్యం చేస్తూ ఆనందంగా గడుపుతారు అని అన్నారు. నారాయణ పాఠశాల ఏవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పండుగలో రోజుకో రకం నైవేద్యం చేస్తారని , పాత కాలం నాటి వంటకాలు మన ఇళ్లలో పెద్దవాళ్ళు చేస్తారని ,నువ్వులు, కొబ్బరి, సత్తు పొడి, బెల్లం వంటి వాటితో నైవేద్యాలు చేసి అమ్మవారికి సమర్పించి ప్రసాదంగా తీసుకుంటారు అని అన్నారు. అనేక రకాల సంప్రదాయ పిండి వంటలు





చేసుకుని ఆరగిస్తారని , ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయే వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి అని అన్నారు. అలిగిన బతుకమ్మ రోజు మాత్రమే అమ్మవారికి ఎటువంటి నైవేద్యం సమర్పించకుండా, బతుకమ్మ ఎత్తకుండా ఉంటారు. ఎందుకంటే ఆరోజు అమ్మవారు అలిగి ఉంటారని నమ్ముతారు. ఇలా అందరినీ ఒక దగ్గరకు చేర్చి ప్రకృతితో మమేకమయ్యే బతుకమ్మ పండుగ అంటే చిన్న వాళ్ళ దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు అందరికీ ఇష్టమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని తోపాటుగా ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రవళి ప్రియ, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లు సౌభాగ్య, రమాదేవి, సాఫ్ట్ స్కిల్స్ ఇమ్రాన్, పిఈటి నాగరాజు తో పాటుగా పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆల్ఫోర్స్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- మహిళలకు అత్యంత ఇష్టమైన బతుకమ్మ పండుగ
- ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ అక్టోబర్ 01( ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన మన బతుకమ్మ పండుగ మహిళలకు అత్యంత ఇష్టమైనదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని అందులో భాగంగానే బతుకమ్మ పండుగ సందర్భంగా ముందస్తుగా విద్యార్థులకు బతుకమ్మ వేడుకలను నిర్వహించామని తెలిపారు . తెలంగాణకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిన ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. డిజిటల్ యుగంలో పండుగలకు ప్రాధాన్యత తగ్గుతున్నప్పటికీ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు .దీంతో వారిలో చైతన్యం ఏర్పడి పండుగలకు పూర్వవైభవం తీసుకురావడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి బతుకమ్మల చుట్టూ విద్యార్థినీలతో పాటు మహిళా అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు బస్సులు నడపాలి




**కరీంనగర్ టౌన్, అక్టోబర్1(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నుండి గన్నేరువరం మండల కేంద్రం వరకు అదనపు ఆర్టీసీ బస్సులను నడపాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి గ్రామంలో రాస్తారోకో చేశారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడంతో మహిళలు బస్సుల్లో రాకపోకలు అధికంగా ఉందన్నారు. దీంతో కిక్కిరిసిన బస్సుల్లో ప్రయాణం ఇబ్బంది కరంగా మారిందని, అదనంగా బస్సులను ప్రవేశపెట్టాలని అన్నారు. కరీంనగర్ నుంచి గుండ్లపల్లి మీదుగా మండల కేంద్రం గన్నేరువరం వరకు కూడా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇక్కుర్తి పార్శారం గౌడ్, చిట్కూరి కొమురయ్య,వేదిరే ఎల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 02-02-2020 రోజున గోదావరిఖని తిరుమల్ నగర్ కు చెందిన బాధిత మహిళ తన భర్త మరియు చిన్న కొడుకు ఇంట్లో లేని సమయంలో తనకు వరుసకు మరుది అయిన బొద్దుల కిరణ్ 26 వరంగల్ అను వ్యక్తి తనపై అత్యాచార యత్నం చేశాడని అతని నుండి తప్పించుకునే ప్రయత్నంలో బ్రొటనవేలు కొరికినాడు మరియు ఎడమ చెవి కి రక్త గాయమైనది అని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దరఖాస్తు మేరకు అప్పటి ఇన్స్పెక్టర్ ఎ మహేందర్ గారు సెక్షన్ 376 . 511 ఐపీసీ ల ప్రకారం కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ పర్స రమేష్ దర్యాప్తు చేసి దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేయడం జరిగింది కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కాన్స్టేబుల్ కొత్త కొండా శంకర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి టి. జ్యోతి రెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు గోదావరిఖని సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు గోదావరిఖని న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితునికి రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది. నిందితునికి శిక్ష విధించడంలో కృషిచేసిన గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోర్టు డ్యూటీ ఆఫీసర్ శంకర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి పెద్దపల్లి డిసిపి చేతన గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ అభినందించారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**సుల్తానాబాద్, అక్టోబర్ 01( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామములో ఆదర్శ పాఠశాల ఆవరణలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఆడపడుచులను ప్రతిబింబించేలా విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయినులు సాంప్రదాయ వేషధారణలో పాఠశాలకు వచ్చి పూలు ఆకులతో బతుకమ్మలు పేర్చారు. ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ అరుణతో కలిసి గౌరమ్మ పూజ నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్మాట్లాడుతూ మన తెలంగాణ సాంప్రదాయాన్ని గౌరవిస్తూ తెలంగాణ ఆడపడుచుల వేడుక మరియు ప్రకృతిని పూజించే పండుగ అయిన బతుకమ్మ వేడుకలు తెలంగాణలో అనాదిగా నిర్వహిస్తు న్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్,ఆప్ చైర్ పర్సన్ అరుణ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలంగాణ ఆడపడుచులకు ప్రతీకగా భావించి సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయినులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల్లో 109% బొగ్గు ఉత్పత్తి సాధించగలిగాం

- సింగరేణి జీఎం సూర్యనారాయణ



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** అధిక వర్షాల కారణంగా గడిచిన సెప్టెంబర్ మాసానికి ఏరియాలో నిర్దేశిత లక్ష్యాల్లో 59% మాత్రమే బొగ్గు ఉత్పత్తిని సాధించామని సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ మాసానికి 9,00,000 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5,30,075 టన్నులు 59% బొగ్గు ఉత్పతి లక్ష్యాలను సాధ్యమైందన్నారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం 6 నెలల కాలంలో 36,11,300 టన్నుల లక్ష్యానికి గాను, 39,34,486 టన్నులతో 109% బొగ్గు ఉత్పతి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే ఓవర్ బర్డన్ తొలగింపు 32,44,000 క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను, 15,30,212 క్యూబిక్ మీటర్లతో 47% సాధించినట్లు తెలిపారు. అధిక వర్షాల కారణంగా ఓవర్ బర్డన్ తొలగింపులో వెనుకబడి నప్పటికీ, రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలు సాధించడానికి అన్నీ ప్రణాళికలు సిద్ధం చేయాలని, అంతేకాకుండా ఏరియాను అన్నీ రంగాలలో ముందుంచడానికి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి సహకరించాలని ఆయన అధికారులను, ఉద్యోగులను, కార్మిక సంఘాల నాయకులను కోరారు. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో వాటాను ఉద్యోగులకు ఇచ్చేందుకు యజమాన్యం ప్రకటించడం జరిగిందని, ఉద్యోగులతో పాటు ఒప్పంద ఉద్యోగులకు కూడా 5 వేల రూపాయలు చెల్లించడానికి ఏరియాల వారీగా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జీఎం సూర్యనారాయణ వివరించారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డివై.ఎస్ఇ (ఐఈ) రాజన్న, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్ పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**చిగురుమామిడి,(ది క్రైమ్ న్యూస్):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా గడిపారు. అబ్బాయిలు పటాకులు కాల్చి ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ ప్రిన్సిపాల్ అప్పాలసమ్మయ్యఉపాధ్యాయులుమరియుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడా ఖానా పేరుతో కార్మికుల వేతనాల నుండి డబ్బులు రికవరి చేయొద్దు

- యాజమాన్యమే కంపెనీకి వచ్చిన లాభాల్లో నుంచి బడా ఖానా ఏర్పాటు చేయాలి
- నిజాయితీ గల అధికారులను వేదింపులకు గురి చేయొద్దు
- సింగరేణిలో అవినీతిని రూపుమాపాలి - ఏఐటియుసి పోరాటాల వల్లనే కార్మికులకు హక్కులు
- గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్‌లు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలో బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి ఎలాంటి డబ్బులు రికవరీ చేయొద్దని, యాజమాన్యమే కంపెనీ కి వచ్చిన లాభాల్లో నుండి దసరా పండుగ సందర్భంగా బడా ఖానా ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి లాభాలు వచ్చిన సందర్భంగా వాటా ప్రకటన చేసిన సంధర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సింగరేణి కి లాభాలు వచ్చినందున కార్మికులు అంతా కలిసి బడా ఖానా ఏర్పాటు చేసుకోండని అంటే, చేయండని గుర్తింపు సంఘం గా సరే అన్నామని, కానీ యాజమాన్యం బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి 300 నుండి 500 వరకు రికవరీ చేయడాన్ని ఏఐటియుసి వ్యతిరేకిస్తుందని వారు పేర్కొన్నారు. ఒకవేళ రికవరీ ఐతే అట్టి డబ్బులు కార్మికుల కు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగిందని, దీని వల్ల గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రాదాన్యత ను గుర్తించకుండా యాజమాన్యం అవినీతి కి తెరలేపిందని వారు ఆరోపించారు. యాజమాన్యం రాజకీయ జోక్యాన్ని, అవినీతి ని అరికట్టాలని, లేకుంటే ఏఐటియుసి అవినీతికి, రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి లో గుర్తించిన కొత్త మైన్స్ కు అనుమతులు ఇవ్వాలని, అందుకు కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, లేకుంటే తెలంగాణ లో సింగరేణి మనుగడ కొనసాగడం ప్రశ్నార్థకమని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల వల్లనే లాభాల్లో వాటా, దీపావళి బోనస్ హక్కులను సాధించడం జరిగిందని, ఏ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రో సింగరేణి కార్మికులకు ఇవ్వలేదని వారు అన్నారు. లాభాల్లో వాటా ప్రకటన పై తెలిసి, తెలియని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు చేయడం సిగ్గు చేటని, వాస్తవాలు తెలుసుకోకుండా కార్మికుల ను తప్పుదోవ పట్టించడం సరైంది కాదని వారన్నారు. సింగరేణి లో నిజాయితీ గల అధికారులను వేదింపులకు గురి చేస్తూ, యాజమాన్యం అవినీతిని ప్రోత్సహిస్తుందని, దీనిని మానుకోవాలని వారు సూచించారు. సంస్థ పది కాలాల పాటు మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు ప్రారంభించాలని, అధిక కాంట్రాక్టీకరణ వల్ల సంస్థ కు నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇటీవల ఓసిపి 5 లో, ఎల్లందులో ప్రైవేటు వారు సమ్మె చేయడం వల్ల ఉత్పత్తి ఐన బొగ్గు సరఫరా నిలిచిపోయిందని వారు తెలిపారు. యాజమాన్యం ఇప్పటికైనా అధిక కాంట్రాక్టకరణకు ప్రాధాన్యత ఇవ్వకుండా కంపెనీ చే బొగ్గు ఉత్పత్తి, సరఫరా ఉండాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తో పాటు తదితరులు పాల్గొన్నారు. జిడికె 11ఏ ఇంక్లయిన్ లో గేట్ మీటింగ్ కాగా జిడికె 11వ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల వల్లనే కార్మికుల హక్కులు సాధించడం జరిగిందని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న హక్కులు ఉదాసీనంగా రాలేదని, సమ్మెలు చేసి ప్రతి హక్కును సాధించుకోవడం జరిగిందని, ఏలాంటి పోరాటాలు చేయని కార్మిక సంఘాల నాయకుల మాటలు కార్మికులు గుడ్డిగా నమ్మి మోసపోవద్దని, ఆందోళనకు గురి కావద్దని ఆయన సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్లా గౌడ్, ఆరెల్లి పోషం, ఎం.సంపత్, ఎం.ఎ.గౌస్, సిద్దమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.





# శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నేతల దిష్టిబొమ్మల దగ్ధం








**కూకట్ పల్లి అక్టోబర్ 01 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పై బిఆర్ఎస్ పార్టీ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని టెంపుల్ బస్ స్టాప్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు ల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మెడలో మెదక్ ఎం.పి రఘునందన్ రావు దండ వేశాడని, కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి?అవమానించిన కేటీఆర్, హరీష్ రావు ల దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ గోరికట్టినా బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు బిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి బలుపు మాటలు మాట్లాడి ఓడిపోవడం జరిగిందని ఓడిపోయినా సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రేష్మ, కేపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, లక్ష్మీనారాయణ, నల్లికాంత్, రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, మారుతి, యమునా, సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ఎంఈఓకి సన్మానం



**సుల్తానాబాద్, అక్టోబర్ 01( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల ఎం.ఈ.ఓ గా బాధ్యతలు చేపట్టిన రాజయ్య కి ఏఐటీయూసీ సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి పువ్వుల బొకే అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ కి కంగ్రాట్స్ చెప్తూ మధ్యన భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు సత్వరమే వచ్చేలా కృషి చేయాలని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఒక కమిటీ వేసి నివేదిక వచ్చిన తర్వాత వారి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కనుక దసరా తర్వాత జరిగే సమ్మె తాత్కాలికంగా వాయిదా వేశామని అన్నారు. జనవరిలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారానికి పెండింగ్ బిల్లులు ప్రతినెల పదివేల రూపాయల వేతనం వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రభుత్వపాఠశాలలో హైస్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికులపై హెడ్మాస్టర్ల పెత్తనం అరాస్మెంట్ తగ్గించాలని అన్నారు. ఎంఈఓ పర్యవేక్షణలో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు, తోడేటి లావణ్య, లీలావతి స్రవంతి, రచన, రత్నమాల, ఆర్ లింగయ్య, సత్తనపల్లి దేవేందర్,తదితరులు


# కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చాలి

**- వోడితల ప్రణవ్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీని గ్రేడ్ 3 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయుటకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కి రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కి మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్ కి వినతి పత్రములు సమర్పించనైనది ఇట్టి విషయంలో సత్వరమే కమలాపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చుటకు ప్రణవ్ బాబు కృషి చేయాలని కోరనైనది, ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, గుండపు చరణ పటేల్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి, కంభంపాటి ప్రసాద్, బాలాపురి కనక రత్నం, బొల్లం రాజిరెడ్డి, విష్ణుదాసు వంశీధర్ రావు ,పోడేటి బిక్షపతి, శనిగరం రమేష్, మోడెం శివ, రెక్కల నారాయణరెడ్డి, గొట్టె రవి, గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..



# ఇంద్రానగర్‌లోని దళిత బహుజనుల స్మశాన వాటికను కాపాడండి: సతీష్ మాదిగ



**కూకట్ పల్లి అక్టోబర్ 01 (ది క్రైమ్ న్యూస్):** బాలానగర్‌లోని ఇందిరానగర్‌లో దళిత బహుజనుల స్మశాన వాటికను కొందరు కబ్జా చేస్తున్నారని తెలిసి దానిని పరిశీలించేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మాదిగ దండోరా వ్యవస్థాపక, అధ్యక్షుడు సతీష్ మాదిగ. ఈ సందర్భంగా కొందరు దుండగులు, స్థానిక నివాసులు సతీష్ మాదిగను అడ్డుకోవడంతో దళిత బహుజనులు ఇదేంటని ప్రశ్నిస్తే వారి పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ లో దాడికి పాల్పడ్డ వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని సీ.ఐ నవీన్ కుమార్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో అంబరాన్నంటిన ముందస్తు బతుకమ్మ సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగు రంగుల పూలతో అలంకరించి తెచ్చిన బతుకమ్మలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాలుగా జరుపుకుంటున్న బతుకమ్మ పండగ అనేది మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు ఇలా తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాలుగా బతుకమ్మని పూజిస్తారు. ఈ పండగ అనేది వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. ఈ రోజులలో విరివిగా దొరికే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలని తెంపి బతుకమ్మలు పేర్చి మహిళలంతా వాటి చుట్టూ చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా ఆడుతూ పాడుకునే పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి అన్నీ వ్యక్తపరుస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. బతుకమ్మ తయారీలో వాడే అన్ని పూలు ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. ఇలా మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు ప్రత్యేక అతిథి అయిన ప్రముఖ కళాకారిణి, సామాజిక కార్యకర్త రజితా పవిత్రన్ లు విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి, పోషకులు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

- ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు
- ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి








**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి అన్నారు. మంగళ వారం రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని ప్రగతి పాఠశాలలో ముందస్తూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నపిల్లలు, విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయురాలు పూలతో బతుకమ్మలను చేసి పిల్లలతో కలిసి కోలాటాలతో బతుకమ్మ పాటలపై నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణలో చరిత్రాత్మకమైన పండుగ కాకతీయ కాలంలో జరిగిన ఒక యదార్ధ గాధ ఆధారంగా ఈ పండుగ ఆచరణలోకి వచ్చిందని అన్నారు. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగేడు పూలు పలు రకాల పూలతో గుండ్రంగా పేర్చి మధ్యలో గౌరీ దేవిని పెట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక అని, మహిళలను ఒక్కచోట చేర్చి ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ బతుకమ్మ పండుగని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందవం పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా మేమున్నాం

- ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలి
- పూర్తిస్థాయిలో రైతులందరికీ రుణమాఫీ చేయాలి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో దాదాపు లక్ష మంది రైతులకు రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతన్నలకు అండగా మేమున్నాం అంటూ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో ర్యాలీగా వెళ్లి మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ గారిని కలిసి రైతుల సమస్యలను వివరించి ఆవేదనను వ్యక్తం చేసి ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దాదాపుగా పెద్దపల్లి జిల్లా మొత్తం మీద రుణమాఫీ కావలసిన రైతుల సంఖ్య 1 లక్ష 52 వేల 184 కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది 51,393 మంది రైతులకు మాత్రమేనని పూర్తిస్థాయిలో రుణమాఫీ కావలసి ఉందని అన్నారు. పెద్దపల్లి జిల్లా లోనే పూర్తిస్థాయిలో కానీ రుణమాఫీ పై, రేవంత్ రెడ్డి ఖమ్మం లో మీటింగ్ పెట్టి ఏమన్నాడు, రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ జరిగిపోయింది. మా ప్రభుత్వం గొప్పగా చేసినమని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై ఇప్పుడు లెక్కకు లేని ఆంక్షలు పెడుతోందని అన్నారు. ఇది ఈ పెద్దపల్లి జిల్లా కు సంబంధించిన విషయం కాదని, రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించింది 49 లక్షల మందికి ఎంతమందికి ఇచ్చింద్రు రుణమాఫీ 23 లక్షల 25 వేల మంది ఇచ్చింద్రు,మిగిలిన రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తోంది ఒక్క స్కీం అయిన సరిగా అమలు జరగడం లేదని గుర్తు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఇచ్చే 2500, ముసలవ్వలకు ఇచ్చే 4 వేలు, 500 రూపాయల బోనస్, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, ఇవన్నీ ఎక్కడికి పోతాయని అన్నారు. అన్ని మాయ మాటలు, దొంగ మాటలు, దగుల్బాజీ మాటలు, ఒక వైపు హైడ్రా పేరు మీద హైదరాబాద్ ను కూల్చుతున్నారు ముఖ్యమంత్రికి దయలేదు..కరుణ లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు నువ్వే చెప్పావు కదా ఒక నిర్మాణాన్ని కూలగొట్టే ముందు దానికి చట్టాలు ఉన్నాయని ఒకవేల రెగ్యులరైజ్ చేయాలనుకుంటే కూడా చేయవచ్చు అని చెప్పావు కదా అని కొప్పుల ఈశ్వర్ గుర్తుచేశారు. ఇప్పుడు వేరే దేశం ఇంకో దేశం పై దాడి చేసినట్లు దొంగల్లాగా తెల్లవారుజామున ఎవరు లేని సమయంలో హైడ్రా పేరు తో ఇండ్లను కూల కొడుతున్నావు ఇదో నీకు న్యాయమా, నీ తప్పుడు నిర్ణయాల వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డారు, లక్షల మంది ఆవేదనలు వినపడటం లేదా అని ప్రశ్నించారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఇలాంటి పరిస్థితి ఉందా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 23 సార్లు డిల్లీ పోయచ్చింద్రు.. ఈరోజు కూడా డిల్లీ లోనే ఉన్నాడు ఏం సాందించిండో తెలియదుగాని, కెసిఆర్ గారు చెప్పింద్రు మోసపోతే గోస పడతరని, కాని ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ఓటు వేస్తిరి, ఇప్పుడు రాష్ట్రంలో అస్తవ్యస్తమైన పరిపాలన నడుస్తోందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో రెసిడెన్షియల్ హాస్టల్లు నాష్టమైపోయాయి, లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అందాకారం అయిపోయింది, ఆసుపత్రి పోతే మందులు లేవు, కెసిఆర్ పాలనలో ప్రసవాలు 80 శాతం ప్రభుత్వం ఆసుపత్రిలో జరిగాయి, ఈరోజు 33 శాతానికి తగ్గిపోయాయని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజలే చూసి భయపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని, రాష్ట్రంలో దుర్మార్గమైన పాలనా కొనసాగుతున్నదని, దీనికి చరమగీతం పాడాలంటే తప్పకుండా రైతు లోకమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇది బిఆర్ఎస్ పార్టీ సమస్య కాదని, ఇది లక్షల మంది రైతుల సమస్య ఈ రాష్ట్రలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సమస్య కాబట్టి ఈ దుర్మార్గమైన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేడుకగా ఇది అంతం కాదు ఆరంభం అని కొప్పుల ఈశ్వర్ ముఖ్యమంత్రి ని హెచ్చరించారు. రైతు ఏడ్చినా రాజ్యం ఎన్నడూ కూడా బాగు పడలేదని, ఈ రాష్ట్రంలో రైతులను ఏడిపిస్తున్నావని, కాంగ్రెస్ ప్రభుత్వం ఓ పాపకారి ప్రభుత్వం అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గంట రాములు, నాయకులు దాసరి ఉష, మార్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నునేటి సంపత్, బాలాజీ రావు, నాయకులు బండారి శ్రీనివాస్, అన్ని మండలాల మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ రైతుబంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# లాభాల బోనస్ కాదిది త్యాగాల బోనస్

## - ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసీపీ.3 ప్రాజక్ట్ కృషి భవన్, బేస్ వర్క్ షాప్ లలో మంగళవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ద్వారా సమావేశాలు జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం వేరుగా జరిగిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. భారత దేశంలో ఎక్కడ లేని విధంగా మన సింగరేణిలో 2000 సంవత్సరంలో కామ్రేడ్ కె.ఎల్.మహేంద్ర నాయకత్వంలో లాభల వాట సాధించుకోవడం జరిగిందన్నారు. సింగరేణి ఉద్యోగులు గత 25 సంవత్సరాల నుండి లాభాల వాట తీసుకోవడం జరుగుతుందని, గతంలో యూనియన్ నాయకులతో సంప్రదించాకే అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి లాభాల వాటా ప్రకటించే వారన్నారు. కానీ గత 12 సంవత్సరాలనుండి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత యూనియన్ తో సంబంధం లేకుండా వాట ప్రకటించడం జరిగిందన్నారు. గతంలో కానీ ఇప్పుడు కానీ నికర లాభల నుండే లాభాల వాట ప్రకటించారని పేర్కొన్నారు. కానీ కొన్ని యూనియన్ లు తెలిసి తెలియక బోడగుండు మీద వెంట్రుకలు లెక్కపెట్టిన చందంగా, తప్పుడు ప్రచారం చేసి కార్మికులను గంధరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. కార్మికులకు నష్టం జరిగే విధంగా ఏఐటీయూసీ యూనియన్ ఎప్పుడూ పనిచేయదన్నారు. కార్మికులకోసం ఎందరో నాయకులు ప్రాణ త్యాగం చేసిన యూనియన్ గా వ్యాఖ్యానించారు. భారత దేశంలో ఎక్కడ లేని రోజులలో 1962 లో కామ్రేడ్ విట్టల్ రావు నాయకత్వంలో పోరాడి లాభాల (త్యాగల) బోనస్ మొదట 4% సాధించు కోవడం జరిగిందన్నారు. కానీ మనం బోనస్ తీసున్న తరువాత దేశంలో 1965 లో బోనస్ చట్టం రావడం జరిగిందని, గత సంవత్సరం 85,000 తీసుకోగా ఈ సంవత్సరం 8750 పెంచుకొని 93,750 తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెలలో జరిగే స్ట్రక్చర్ సమావేశంలలో ప్రధాన సమస్యలైన పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ వాపస్ ఇప్పించడం , స్వంత ఇంటి పథకం, ఎన్ -1 తొలగించి పాత పద్దతిలోనే ప్లేడే, పీహెచ్డీ లు ఇప్పించడం, మారు పేర్ల సమస్య పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. వేరువేరుగా జరిగిన ఈ సమావేశాల్లో ప్రాజెక్టు కార్యదర్శి ఎజ్జ రాజయ్య, కేంద్ర కార్యదర్శి కె. రాజరత్నం, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, ఉపాధ్యక్షులు బి. అన్నారావు, నాయకులు శాంసన్, మహేందర్, రవికుమార్, శంకర్, మహేందర్, కుమారస్వామీ, రవీందర్, సదయ్య, ధనుంజయ్, అశోక్ గౌడ్ గౌడ్, క్రిష్ణ, మదన్ మోహన్, వేణు, మురళి, రాజ్ కుమార్, శ్రీధర్, మల్లేష్, వెంకటేష్, శ్రీనివాస్, రమేష్, మధు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి,రాజశేఖర్, వంశీ, రవి, పాల్గొన్నారు.

# పాంటిసోరి స్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





**మణుగూరు, ( ది క్రైమ్ న్యూస్ ):** మణుగూరు మండలంలోని శ్రీ సత్య భాస్కర మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఐసాక్ థామస్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను పాఠశాలలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, విద్యార్థులకు బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగనిలిమ, తెలంగాణ రాష్ట్ర గొప్పతనం గురించి వివరిస్తూ 9 రోజులు వరుసగా జరుపుకునే ఈ బతుకమ్మ పండుగలో ఎంగిలి పువ్వు బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు పండుగను ఘనంగా నిర్వహించుకొని గంగమ్మ ఒడిలోకి చేరుస్తారని బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు

# సింగరేణి పాఠశాలను సందర్శించిన అధికారులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక సెక్టార్ -3 సింగరేణి పాఠశాలను మంగళవారం కంపెనీ కార్పొరేట్ అధికారులు సందర్శించారు. ఇక్కడికి వచ్చిన జనరల్ మేనేజర్ పర్సనల్ (ఇఇ సిఎస్ఆర్) కార్పొరేట్ శ్రీమతి నికోలాస్, జనరల్ మేనేజర్ (ఇ ఏం) (వర్క్ షాప్స్ ఎనర్జీ మేనేజ్మెంట్) కార్పొరేట్ ఫీజ్రాల్డ్ జేసురత్నం, త్వరలో ప్రారంభించనున్న సీబీఎస్ఈ సిలబస్ కొరకు పాఠశాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు డివిజన్ కార్యాలయంలో డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ తో సమావేశమై, పాఠశాలలో సిబిఎస్ఇ సెలబస్ అనుమతుల నిమిత్తం చేస్తున్న పనుల పురోగతి పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణలా విషయంలో రాజిపడకుండా, పాఠశాలను తీర్చిదిద్దాలని, అత్యున్నత విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఇంకా ఈ సమావేశంలో డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, పాఠశాల కరెస్పాండంట్ %ఁ% డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, డిజిఏం సివిల్ ధనుంజయ, మరియు పాఠశాల హెడ్ మాస్టర్ సుందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాలిక ఉన్నత పాఠశాలలో

# సైకిళ్ళ పంపిణీ





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది, ఇట్టి సైకిళ్ల దాతగా ఎర్రబెల్లి లక్ష్మీ లింగారావు దంపతులు ప్రతిరోజు ఉప్పులపల్లె గ్రామం నుండి పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థుల సౌకర్యానార్థం దాదాపుగా 51 వేల రూపాయల విలువ చేసే సైకిళ్ళను 9 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు, తన కొడుకు అమెరికాలో స్థిరపడిన తమ కుమారులు ఎర్రబెల్లి విట్టల్ రావు, విజయ్ మన్మోహన్రావు వారి ఆర్థిక సహాయంతో సైకిళ్లను వితరణ చేసి వారి సామాజిక సేవా భవాన్ని చాటుకున్నారు, ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి రామకృష్ణన్ రాజ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వి. వాణి, ఏ ఏ పి సి చైర్ పర్సన్ శ్రీమతి బండారి రాధా, సంపత్ రావు, శ్రీధర్ రావు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రమాదేవి, రేవతి, సంపత్ కుమార్, నయీమ్ పాషా, రామకృష్ణయ్య, షర్మిల, రాజేందర్, శ్రీదరా చారి, కొమురయ్య, ఇందిరా రాణి, కిరణ్ ,పాపయ్య, కోమాల మరియు శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

# సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఎ.పి.ఎ. జి.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన 0.17 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.16 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారుఅభినందనలుతెలియజేశారు. సింగరేణిసంస్థలో కొత్తగా బదిలీవర్కర్లుగా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సిరికొండ సత్తయ్య (48) వ్యక్తి బైక్ పై నుండి పడి మృతి చెందినట్లు ఎస్ఐ-2 రామయ్య తెలిపారు. మృతుని భార్య రాజేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఇదే గ్రామానికి చెందిన జునుగూరి శ్రీనివాస్ అనే వ్యక్తి బైక్ పై కూర్చొని వెంకట్రావుపేట గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా శ్రీనివాస్ తన హీరో గ్లామర్ బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి పడేయడంతో తల వెనుక బాగాన రక్తపు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై- 2 రామయ్య తెలిపారు.

# తపస్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారికి ఘన సన్మానం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చిన్నగూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన చిన్నగూడూరు మండల విద్యాశాఖ అధికారి నక్క రవికుమార్‌ని చిన్న గూడూరు మండల శాఖ అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్ గారు, చెవుల నాగార్జున, ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ అధ్యక్షులు జంజీరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడి బోయిన గోపికృష్ణ జడ్పీహెచ్ఎస్ జయ్యారం ప్రధాన ఉపాధ్యాయులు ఉషశ్రీ మండల సీనియర్ ఉపాధ్యాయుల తేజున్నత రెడ్డి, సోదర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- రెండు పడక గదులు పంపిణీ చేయాలి
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు రెవెన్యూ వేణుగోపాల్, స్థానిక సంస్థలు విద్యాచందన,లతో కలిసి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హాజరయ్యారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 100% కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, దానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జారీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అర్హులైన పేదలకు మాత్రమే లబ్ధి చేకూరిలా జాబితా రూపొందించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో సన్న మరియు దొడ్డు ధాన్యం వేరువేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరులో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.ఈఈ సమావేశం లో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు పర్యటనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు

## బీఆర్ఎస్ నాయకుల పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన జివిఆర్



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 01 (క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీ.వి రామకృష్ణా రావు మాట్లాడుతూ... ఇటీవల మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మానకొండూర్ నియోజకవర్గంలో చేసిన పర్యటనతో ప్రజలకు ఉపయోగపడే హామీలు, అభివృద్ధి నిధులు, ఫలాలు ఏమి లేవని, కేవలం వారి పర్యటన మొత్తంలో హైడ్రా, మూసి నది మీద ప్రసంగా లతో సరిపెట్టారని ఎద్దేవా చేశారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లను టార్గెట్ చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెడుతూ రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. హైడ్రా పై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై రాష్ట్ర హైకోర్ట్ మొట్టికాయలు వేసిన, మందలించిన కూడా ప్రభుత్వానికి బుద్ధి రావడంలేదని అన్నారు. హైడ్రా పేరుతో నిరుపేదలు, సామాన్య ప్రజల కుటుంబాల ఇండ్లు కూల్చివేయడం సరికాదన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టి సాపోర్ట్ వారికి కచ్చితంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇటీవల మంత్రి కొండ సురేఖ పై సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై కేసులు పెట్టీ జైల్లో పెట్టాలని కోరారు. కేవలం బిఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ లను తిట్టడానికి హైదారాబాద్ నుండి మానకొండూర్ నియోజకవర్గానికి వచ్చారా అని ప్రశ్నించారు. మా నాయకులు, కార్యకర్తల పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని మంత్రులను, కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. నియోజకవర్గంలో మంత్రుల పర్యటనలో స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులు, నిధులకు సంబంధించి ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారయణ కనీసం ఒక్క రిప్రజెంటేషన్ కూడా మంత్రులకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని, కనీస మౌలిక సదుపాయాలు కూడా కరువయ్యాయని, వారి ఆత్మగౌరవం కాపాడే విధంగా సమస్యలను పరిష్క రించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మహి ళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మధు, బీఆర్ఎస్ పార్టి సీనియర్ నాయకులు రామంచ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ట్రోఫీ విజేతగా శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల



**తిమ్మాపూర్, అక్టోబర్ 01 (క్రైమ్ న్యూస్):** రూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు వరంగల్ పట్టణంలో నిర్వహించిన జాతీయస్థాయి ఆటల పోటీల్లో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కబడ్డీ, షాట్ పుట్ క్రీడల్లో పాల్గొని ప్రథమ బహుమతి విజేతలుగా నిలిచి ట్రోఫీని అందుకున్నారు. విద్యార్థులు కళాశాలకు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పొందిన ట్రోఫీని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి కి విద్యార్థులు అందజేశారు. ఇట్టి సందర్భంగా చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి అవకాశం ఎప్పుడు వచ్చినా ఈ విధంగా అన్ని క్రీడల్లో పాల్గొని ప్రథమ విజేతలుగా నిలవాలని విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన క్రీడా నైపుణ్యమే కాకుండా మానసిక ఉల్లాసం తో పాటు చురుకుదనంగా ఉండి చదువు పట్ల కూడా ఆసక్తి పెంపొందించుకోగలుగుతాదని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ప్రోత్సహించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ టీ సునీత కి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్, కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో పాల్గొనుటకు అవకాశం కల్పించిన కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డికి, ప్రిన్సిపల్ డాక్టర్. జి. వెంకటేశ్వర్లు కు టి. సునీత ఫిజికల్ డైరెక్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అభినందన సభలో పాల్గొన్న పాలనాధికారి పారువెల్ల రామారావు మీడియా ఇన్చార్జ్ గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు అందరూ విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 01(క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి,, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో రాజేందర్ రావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## దూరవిద్య ప్రవేశాల గడువు పెంపు

**జమ్మికుంట అక్టోబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరవిద్య బిఏ, బికాం, బిఎస్సీ కోర్సులు అడ్మిషన్లకు దరఖాస్తు గడువును ఈ నెల 15 వ తేది వరకు పొడగించినట్ల ప్రభుత్వ డిగ్రీ పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, కోఆర్డినేటరీ డాక్టర్ కె. రాజేంద్రం తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నంబరుకుగాని, ప్రభుతో డిగ్రీ కళాశాలలుని స్టడీ సెంటకీ గాని సంప్రదించాలని సూచించారు.

# భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి

- సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జీ.ఎం. ఆర్.జి-త్రీ నరేంద్ర సుధాకరరావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో ఆర్.జి-త్రీ ఏరియాకు నిర్దేశించిన 4.74 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.99 లక్షల టన్నులు అనగా 84 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 38.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 30.29 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 79 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ సెప్టెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.74 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.21 లక్షల టన్నులు అనగా 81 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.78 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులు మొనూగూరి హనుమంతు
- ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్





**పెగడపల్లి, అక్టోబర్ 1(ది క్రైమ్ న్యూస్):** దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం సోమవారం రోజున ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు మొనూగూరి హనుమంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్ రామిల్ల రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా మంతెన రాజు గోడ రాజయ్య, కోశాధికారిగా బొల్లె లక్ష్మీరాజం, కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల శ్రీనివాస్, సుంకే ప్రకాష్, మంతెన స్వామి, బరిగల సురేష్, చిలుముల మైసయ్య, గుండు నారాయణ, లింగంపల్లి లక్ష్మణ్, ప్రత్యేక ఆహ్వానితులుగా కొండ రాజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగాలలో దళితులకు రిజర్వేషన్ కల్పించాలని పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయాలని అంబేద్కర్ అభయ హస్తాన్ని వెంటనే ప్రారంభించాలని సమస్యల పరిష్కారం కోసం దళిత హక్కుల పోరాట సమితి పక్షాన తన శాయ శక్తులు కృషి చేస్తానని అన్నారు. నిరంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక సమస్యలపై పోరాడుతామన్నారు.

## పోత్కపల్లిలో గీత కార్మికునికి గాయాలు



**పెద్దపల్లి అక్టోబర్ 01 ( ది క్రైమ్ న్యూస్ ):** ఓదెల మండలం పోత్కపల్లిలో ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలయ్యాయి. పోత్కపల్లి గ్రామానికి చెందిన నగునూరి శ్రీనివాస్ గౌడ్ అనే గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా ఈత చెట్టు ఎక్కి గీస్తుండగా మోకు జారికిందపడ్డాడు. ఈప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ నడుం బాగంలో గాయాలు కాగా ప్రమాదం గమనించిన తోటి గీతా కార్మికులు 108కు సమాచారం అందించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వం స్పందించి వెంటనే ఎక్స్గ్రెసియా ప్రకటించి గీతా కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# మెడికల్ సీట్ సాధించిన విద్యార్థినికి అభినందనలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** మెడికల్ సీట్ సాధించిన మహాకవి పోతన కాలనీ నివాసి బాబ్జి కూతురు వెన్నెల విద్యార్థినికి గోదావరిఖనికి చెందిన శ్రీనివాస ప్రసాద్ పదివేల రూపాయలను ప్రోత్సాహక బహుమతి అందించారు. కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస ప్రసాద్ విద్యార్థిని వెన్నెలకు ప్యాకెట్ మనిగా తెలుపుతూ, పదివేల రూపాయలను చెక్కు రూపంలో స్థానిక ఎస్సీ, ఎస్టి ఉద్యోగుల సంఘం నాయకులు ఆడ్మాపురం చంద్రమౌళి, కళాకారుడు కొప్పుల రాజనర్సు ల చేతిలో మీదగా చిన్నారి వెన్నెల ను అభినందిస్తూ ఆమె తల్లిదండ్రులకు అందజేశారు.

# విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



**జమ్మికుంట అక్టోబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు నిర్వహిస్తున్న వారిపై తిరగబడి, వారి విధులకు ఆటంకం కలుగజేసిన విలాసాగర్ గ్రామానికి చెందిన రాసపల్లి తిరుపతి వెంకటేష్ అను అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ వరగంటి రవి మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసిన, పోలీస్ వారిపై దురుసుగా ప్రవర్తించిన, తిరగబడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# సొంతగడ్డపై చరిత్ర సృష్టించిన భారత్

సుదీర్ఘ ఫార్మాట్ కళ తప్పింది? ఐదు రోజుల మ్యాచ్‌లో మజా ఏం ఉంటుంది? అనుకున్న అభిమానులకు అసలైన మజా టెస్టుల్లోనే ఉందని భారత జట్టుమరోసారి నిరూపించింది. ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను తలదన్నేలా.. టీ20లను తలపించేలా చెలరేగిన టీమిండియా కాన్పూర్ టెస్టు లో చిరస్మరణీయ విజయంతో అభిమానులను మురిపించింది. వరుణుడు అడ్డుపడినా.. రెండు రోజులు బంతి పడకున్నాసంచలన ఆటతో బంగ్లాదేశ్‌కు ముచ్చెమటలు పట్టించింది. సొంతగడ్డపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ రికార్డు స్థాయిలో 18వ సిరీస్ అందుకుంది. స్వదేశంలో తిరుగులేని రికార్డు ఉన్న టీమిండియా మళ్లీ పంజా విసిరిసింది. రెండో టెస్టులో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(72, 51) సుడిగాలి ఇన్నింగ్స్‌కు.. స్పిన్ ద్వయం అశ్విన్(3/50), జడేజా(3/34) మ్యాజిక్ తోడవ్వగా టీమిండియా స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించి సిరీస్ పట్టేసింది. రోహిత్ శర్మ బృందం కాన్పూర్‌లో అసాధ్యాన్ని సాధ్యం చేయడంతో.. స్వదేశంలో వరుసగా 18వ సిరీస్ టీమిండియా ఖాతాలో చేరింది. విశేషం ఏంటంటే.. టెస్టుల్లో మరే జట్టు సొంతగడ్డపై ఇన్ని సిరీస్‌లు గెలవలేదు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ( ఫైనల్ రేసులో ముందున్న




భారత జట్టు విధ్వంసక ఆటతో అగ్రస్థానాన్ని కాపాడకుంది. సొంతగడ్డపై రికార్డు సిరీస్‌లను కొల్లగొట్టిన జట్టుగా చరిత్రపుటల్లోకి ఎక్కింది. 2013 నుంచి 2024.. ఈ 11 ఏండ్ల కాలంలో భారత్ స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లలో 18 పర్యాయాలు ప్రత్యర్థులను మట్టికరిపించింది. ఇక వరల్డ్ నంబర్ 1 జట్లలో ఒకటైన ఆస్ట్రేలియా వల్ల కూడా కాని రికార్డు భారత్ సొంతమైంది.కంగారూ టీమ్ 1994 నుంచి 2000 మధ్య వరుసగా 10 టెస్టు సిరీస్‌లు సాధించింది. అదే ఆసీస్ 2004 %-% 08 మధ్య కూడా పదో సిరీస్ కైవసం చేసుకుంది. ఒకప్పుడు ప్రమాదకర జట్టు అయిన వెస్టిండీస్ 1976-1986 కాలంలో వరుసగా 8 టెస్టు సిరీస్‌లతో రికార్డు సృష్టించింది. న్యూజిలాండ్ జట్టు కూడా 2017-20లో సొంతగడ్డపై వరుసగా ఎనిమిది టెస్టు సిరీస్ విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది.కాన్పూర్ టెస్టులో పలు రికార్డులు బద్ధలు కొట్టిన భారత జట్టు 180వ విజయం నమోదు చేసింది. చెపాక్ టెస్టులో భారీ విజయంతో దక్షిణాఫ్రికా(179 టెస్టు) రికార్డు సమం చేసింది. ఇప్పుడు కాన్పూర్ విక్టరీతో రోహిత్ సేన 180వ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా 414 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లండ్(397), వెస్టిండీస్(183)లు రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# కోచ్ కోరుకున్నది ఆటగాళ్లు సరిగ్గా అమలు చేశారు

## బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్

కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ దూకుడుగా ఆడుతోంది. వర్షం కారణంగా కేవలం నాలుగు సెషన్ల ఆట మాత్రమే సాగినా.. మ్యాచ్‌లో రోహిత్ సేన ఆధిపత్యం కొనసాగిస్తోంది. మొదటి ఇన్నింగ్స్‌లో బంగ్లాను 233 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 285/9 స్కోరు వద్ద డిక్లేర్ చేసి 52 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం నాలుగో రోజు ఆట ముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా ఓపెనర్లను పెవిలియన్ చేర్చింది. ప్రస్తుతం బంగ్లా స్కోర్ 26/2గా ఉంది. బంగ్లాను త్వరగా ఆలౌట్ చేసి.. విజయం సాధించాలని టీమిండియా చూస్తోంది. బంగ్లాదేశ్‌పై విజయం సాధించేందుకు భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. దీనివెనక మాస్టర్‌మైండ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కాగా.. అమలు చేసిన కెప్టెన్ రోహిత్ శర్మ. ఆటను వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లాలని, విజయం సాధించేందుకే ప్రయత్నించాలని రోహిత్‌తో గౌతీ చెప్పాడని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. కోచ్ కోరుకున్న దానిని ఆటగాళ్లు సరిగ్గా అమలు చేశారన్నాడు. బంగ్లా ఆలౌట్ అయ్యాక రోహిత్‌తో గంభీర్ మాట్లాడి గేమ్ ప్లాన్ చెప్పాడని మోర్కెల్ తెలిపాడు. కాన్పూర్‌లో 4వ రోజు ఆట ముగిసిన తర్వాత విలేకరుల సమావేశంలో మోర్కెల్ మాట్లాడుతూ రోహిత్-గంభీర్ కాంబినేషన్‌పై ప్రశంసలు కురిపించాడు.'మ్యాచ్‌ను చాలా వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మేం నిర్ణయించాం. జట్టును ముందుండి నడిపించాల్సిన మంచి లీడర్ కావాలి. రోహిత్ శర్మ అందుకు సరిగ్గా సరిపోతాడు. గతంలో అతడు ఇలాంటివి ఎన్నోసార్లు విజయవంతంగా చేశాడు. ఈ టెస్టులోనూ అదే పాటిస్తున్నాడు. రోహిత్ తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచి.. తమ ఉద్దేశం ఏంటో చెప్పకనే చెప్పాడు. కొత్త బంతి ఎంత ప్రమాదకరమో తెలిసిందే. అయినా రోహిత్, జైస్వాల్ అదరగొట్టారు. దూకుడుగా ఆడాలంటే ముందుగా కెప్టెన్ కూడా అదే భావనతో ఉండాలి. అప్పుడే జట్టులోని ఆటగాళ్లలో స్ఫూర్తి కలుగుతుంది. ఫీల్డింగ్‌లోనూ రోహిత్ ప్రదర్శన అద్భుతం. జట్టులో భయం అనేది దరిచేరకుండా చేయడంలో గంభీర్‌తో పాటు కెప్టెన్‌గా రోహిత్ సఫలమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రత్యర్థికి తలొగ్గకూడదనే లక్ష్యంతోనే రోహిత్ ఉంటాడు' అని మోర్నీ మోర్కెల్ అన్నాడు.



# సచిన్ రికార్డును బద్దలు కొట్టిన కింగ్ కోహ్లి



కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత బ్యాట్స్‌మెన్లు చెలరేగిపోయారు. 25 ఓవర్లలోనే భారత్ 200 పరుగులు చేసింది. టెస్టు ఇన్నింగ్స్‌లో టీమిండియా అత్యంత వేగంగా 200 పరుగులు చేయడం ఇదే మొదటి సారి. ఈ క్రమంలో.. భారత్ ఆస్ట్రేలియా రికార్డును బద్దలు కొట్టింది. ఇదిలా ఉంటే%ౌ% వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో మరో రికార్డు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధికంగా 27 వేల పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. ఇప్పుడు ఆ రికార్డును కింగ్ కోహ్లీ బద్దలు కొట్టాడు. కోహ్లి 594 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. సచిన్ టెండూల్కర్ 623 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో కోహ్లీ 35 బంతుల్లో 47 పరుగులు చేశాడు. షకీబ్ అల్ హసన్ బౌలింగ్ లో ఔటయ్యాడు.

# ఒంటిచేత్తో క్యాచ్ అందుకున్న రోహిత్

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. నాలుగో రోజు ఆట ప్రారంభం కాగానే బంగ్లాదేశ్ వికెట్ ను బౌలర్ సిరాజ్ పడగొట్టడం జరిగింది. అది కూడా.. బంగ్లా టాప్ క్లాస్ బాటర్.. లిటన్ దాస్ ది. లిటన్ దాస్ క్యాచ్ ను రోహిత్ శర్మ అద్భుతంగా పట్టుకున్నారు. ఈ క్యాచ్ చూసిన వారంతా ఒక్కసారిగా షాక్ నకు గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది.బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 50 ఓవర్ లో ఈ సంఘటన జరిగింది. ఈ 50 ఓవర్ ఇవాళ ఉదయం మహమ్మద్ సిరాజ్ వేయడానికి వచ్చాడు. ఆ సమయంలో లిటన్ దాస్ స్ట్రకింగ్ లో ఉన్నాడు. అయితే సిరాజ్ వేసిన నాలుగో బంతి మిడ్ ఆఫ్ దిశగా ఫోర్ కొట్టాలని లిటిల్ దాస్ ప్రయత్నం చేశాడు. కానీ మీడ్ ఆఫ్ దగ్గరే ఉన్న రోహిత్ శర్మ గాల్లో ఎగిరి మరి ఆ క్యాచ్ పట్టాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. ఈ తరుణంలోనే రోహిత్ శర్మ చెవి పట్టుకుని రిషబ్ పంత్ రచ్చ చేశారు. అటు టీమిండియా ప్లేయర్లు కూడా రోహిత్ శర్మను అభినందించారు.



# స్పోర్ట్స్

## టెస్ట్ సిరీస్ టీమిండియా కైవసం

### రెండో టెస్టులో టీమిండియా గ్రాండ్ విక్టరీ



బంగ్లాదేశ్‌ను టీం ఇండియా చిత్తు చేసింది. మొదటి టెస్ట్ మ్యాచ్లో విజయం సాధించిన టీమిండియా రెండవ టెస్టులో కూడా గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో టెస్ట్ సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. రెండు టెస్టుల్లో భాగంగా.. ఇండియాకు వచ్చిన బంగ్లాదేశ్ నాగిని డాన్స్ కు బ్రేక్ వేసింది రోహిత్ సేన. రెండవ టెస్టులో ఏడు వికెట్ల తేడాతో టీమిండియా గ్రాండ్ విక్టరీ కొట్టింది. రెండవ ఇన్నింగ్స్ లో 95 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా చేదించింది టీమిండియా. ఈ మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో టీమిండియా విజయం సాధించడమే కాకుండా. రెండు మ్యాచ్ల సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయడం జరిగింది. వర్షం కారణంగా రెండవ టెస్టు లో రెండు రోజులపాటు.. ఆట రద్దయినా కూడా టీమిండియా గెలవడం హిస్టరీ అని చెప్పవచ్చు. ఈ రెండవ ఇన్నింగ్స్ లో 95 పరుగుల లక్ష్యాన్ని కేవలం 17.2 ఓవర్లలోనే చేదించింది టీమిండియా.రెండవ టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ 8 పరుగులు, గిల్ ఆరు పరుగులకు అవుట్ అయ్యారు. కానీ జైస్వాల్ అలాగే విరాట్ కోహ్లీ జట్టును విజయతీరాలకు చేర్చారు. జైస్వాల్ ఈ మ్యాచ్లో 51 పరుగులతో రాణించాడు. అటు విరాట్ కోహ్లీ ఫామ్ లోకి వచ్చి 29 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఇక అంతకుముందు బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్ లో 233 పరుగులకే చాప చుట్టేసింది. 74 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్ ఆల్ అవుట్ అయింది.బంగ్లాదేశ్ బ్యాటర్లలో మూవీనుల్ ఒక్కడే 107 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు రెండవ ఇన్నింగ్స్‌లో 146 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది బంగ్లాదేశ్. అప్పుడు సద్మాన్ ఇస్లాం మాత్రమే 50 పరుగులు చేసి రాణించాడు. మిగతా బ్యాటర్లు ఎవరూ కూడా రాణించక పోవడంతో బంగ్లాదేశ్.. 146పరుగుల వద్ద ఆగిపోయింది. అటు టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో టి20 మ్యాచ్ లాగా ఆడి 285 పరుగులు చేసింది. ఆ తర్వాత రెండవ ఇన్నింగ్స్‌లో.. 7 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది.

## రోహిత్.. ఔటైనా ఫర్వాలేదు అన్నాడు: కేఎల్ రాహుల్



కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో డగౌట్‌లోని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి తమకు స్పష్టమైన సందేశం వచ్చిందని స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చెప్పాడు. ఔటైనా ఫర్వాలేదు కానీ.. వేగంగా ఆడి ఎక్కువ పరుగులు చేయాలని సూచించాడని తెలిపాడు. కెప్టెన్ ఆదేశాలకు తగ్గట్టుగానే ఆడినట్లు రాహుల్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో రాహుల్ హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. దాంతో బంగ్లాదేశ్‌పై భారత్ ఆధిపత్యం కొనసాగించింది. అయిదో రోజు ప్రారంభానికి ముందు రాహుల్ మాట్లాడాడు. కేఎల్ రాహుల్ మాట్లాడుతూ%ౌ% 'ముందునుంచి మా లక్ష్యంపై స్పష్టమైన అవగాహన ఉంది. రెండు రోజుల ఆట వర్షం వల్ల రద్దైంది. ఇలాంటి సందర్భంలో మనం ఏం చేయలేం. మన చేతుల్లో లేని వాటి గురించి ఆలోచించకూడదు. మిగిలిన సమయంలో ఏం చేయగలమనే దానిపై మేం దృష్టిపెట్టాం. బంగ్లాదేశ్‌పై విజయం సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగాం. మేం బ్యాటింగ్ చేస్తుండగా.. డగౌట్‌లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి మాకుస్పష్టమైనసందేశం వచ్చింది.ఔటైనా ఫర్వాలేదు.. వేగంగా ఆడమని సూచించాడు. మేం అలానే చేశాం. ఆ తర్వాత మా బౌలర్లు అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు' అని చెప్పాడు.

# వారానికో బాతు గుడ్డు తినండి..!

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.



## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!




ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!



ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..



ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్దకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

## వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్-ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు





హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.



# ప్రభాస్ మూవీలోకి మిథున్ చక్రవర్తి

సలార్', 'కల్కి' సినిమాల సక్సెస్‌తో రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రభాస్ నెక్ట్స్ లైనప్‌తో కూడా ఫ్యాన్స్ ఖుషీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సీతారామం చిత్రంతో నేషనల్ వైడ్‌గా క్రేజ్ సంపాదించుకున్న డైరెక్టర్ హను రాఘవాపుడితో ఓ సినిమా చేయనుండటం ఫ్యాన్స్‌కి మరింత కిక్కునిచ్చింది. ఫౌజి వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇప్పటికే ఈ సినిమాలో యూట్యూబ్ సెన్సేషన్ ఇమాన్వి ఇస్మాయిల్ తో పాటు లెజండరీ నటి జయప్రద నటించనుడటంతో సినీవర్గాలల్లో మూవీపై మరింత ఇంట్రెస్ట్ పెరిగింది. తాజాగా మరో లెజెండ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రకటించడటంతో ఫ్యాన్స్ మరింత సంబరపడిపోతున్నారు. ఇటీవల రిలీజైన 'కల్కి 2898 సినిమాలో బాలీవుడ్ సూపర్ స్టార్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ప్రభాస్ కోసం నటించి మెప్పించాడు. కేవలం యాక్ట్ చేశాడన్నట్లు కాకుండా సినిమాకే ఆయువు పట్టులా వ్యవహరించి తన యాక్టింగ్ ఇంప్యాక్ట్ చూపించాడు. తాజాగా భారతదేశ చలన చిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డ్ పొందిన మిథున్ చక్రవర్తిని హను రాఘవపూడి ఫౌజి సినిమా కోసం కాంటాక్ట్ అయ్యారు. ఆయన కూడా ఈ ప్రాజెక్ట్ కి ఓకే చెప్పేశారు. దీంతో మరోసారి ఇంకో బాలీవుడ్ లెజెండ్ ప్రభాస్ సినిమాలో కీలకం కానున్నాడు. గతంలో 'గోపాల గోపాల' చిత్రంలో నెగిటివ్ షేడ్స్‌లో తన నటన ప్రావీణ్యంతో తెలుగు ప్రజలకు ఆయన పరిచయమే. గోపాల గోపాల ఒరిజినల్ వెర్షన్ ఓ మై గాడ్ మూవీలోను ఇదే పాత్ర లో ఆయన నటించి అవార్డులు సాధించారు. అలాగే దేశంలోనే మూడో అత్యున్నత పుర స్కారం పద్మభూషణ్‌తో పాటు 3 నేషనల్ అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించారు. కాగా ఈ సినిమాకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా సుదీప్ ఛటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.





# నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు.. 'అన్‌మ్యాచ్‌బుల్'

## రామ్‌చరణ్‌కు సమంత కితాబు

హీరో రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి తాజాగా 'రా మచ్చా మచ్చా..' అంటూ రెండో పాట విడుదలైంది. ఈ పాట ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్‌పై ఉపాసన, సమంతలు ప్రశంసలు కురిపించారు. రామ్‌చరణ్ తన పాటను షేర్ చేస్తూ.. 'ఈ భారీ పాటను నేను ఆనందించినట్లు.. మీరూ ఆనందిస్తున్నారని ఆశిస్తున్నా' అని రాశారు. ఈ పోస్ట్‌పై ఉపాసన స్పందిస్తూ.. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్‌తో హై ఓల్టేజ్ పుట్టించారని రిప్లై ఇచ్చారు. ఇక, సమంత స్పందిస్తూ.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అంటూ.. 'అన్‌మ్యాచ్‌బుల్' అని పేర్కొన్నారు. దానికింద ఫార్మల్ ప్యాంట్, షర్ట్ ధరించి ఎవరు ఇలా డ్యాన్స్ చేయగలరు.. అంటూ రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో 'గేమ్‌ఛేంజర్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని 'రా మచ్చా మచ్చా'... పాటని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకి తమన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. నకాశ్ అజీజ్ ఆలపించారు. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌తో కియారా అద్వానీ, అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరామ్, నవీన్‌చంద్ర, ప్రకాశ్‌రాజ్‌తో పాటు పలువురు కీలక ప్రాతల్లో నటిస్తున్నారు.



# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబో

## చిత్రంలో సప్తసరాగాలు దాటి.. ఫేం రుక్మిణి వసంత్

గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ కూడా రాబోతుంది. కాగా మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కూడా లాంఛ్ చేసి అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పాడు. ఆగస్టులో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు రెండు వార్తలు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఇంకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన తెలుగు వాళ్లకు అండగా నిలిచే పాత్రలో తారక్ కనిపిస్తాడట. మొత్తానికి ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రేక్షకులకు రీచ్ అయ్యేలా సినిమాను సిద్ధం చేస్తున్నాడని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. ఈ క్రేజీ వార్త అఫీషియల్ కానప్పటికీ మూవీ లవర్స్, ఫ్యాన్ మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.



# నిలకడగా రజనీకాంత్ ఆరోగ్యం

సూపర్ స్టార్ రజనీకాంత్ అస్వస్థతకు గురై ప్రస్తుతం చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా వైద్యులు తలైవాకి చిన్నపాటి సర్జరీ చేశారు. అనుభవగ్నులైన ముగ్గురు వైద్యులు రజనీకాంత్‌కు పొత్తికడుపు కింది భాగంలో స్టెంట్ వేశారు. ఈ పక్రియ విజయవంతమైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం రజనీకాంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. రెండు లేదా మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రజనీకాంత్ సోమవారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను చెన్నైలోని అపోలో దవాఖానకు తరలించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సతీశ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక వైద్యుల బృందం సూపర్‌స్టార్‌కు చికిత్స అందిస్తున్నారు. ఇక తలైవా దవాఖానలో చేరిన విషయం తెలుసుకున్న ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం రజనీకి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.



# బేబీజాన్ షూట్‌లో పాల్గొననున్న సల్మాన్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. ఓ వైపు లీడ్ యాక్టర్‌గా చేస్తూనే.. మరోవైపు కామియో రోల్‌లో కూడా కనిపించబోతున్నాడు. ఈ స్టార్ యాక్టర్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్ నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సల్మాన్ ఖాన్ ఈ మూవీ షూట్‌లో ఎప్పుడు జాయిన్ అవుతాడనే దానిపై ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం అక్టోబర్ మొదటి వారంలో బేబిజాన్ చిత్రీకరణలో జాయిన్ కాబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయబోతున్నారట. ఈ సినిమాను డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. బేబిజాన్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com